

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త


## కలెక్టరేట్లో అతిథులకు మర్యాద

### - పెషీలు వద్ద వేచి ఉండే ప్రజలకు కుర్చీలు ఏర్పాటు



**నెల్లూరు కలెక్టరేట్, జులై 19, ప్రభాతవార్త** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిత్యం ప్రజలు ఏదో ఒక సమస్యతో వస్తూ ఉంటారు ఈ నేపథ్యంలో కలెక్టర్ ఓ.ఆనంద్, జాయింట్ కలెక్టర్ కార్తీక్‌ను కలవడానికి ఏదో ఒక సమ స్యపై ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తున్నారు. అధికారులు వచ్చే సమయానికి ప్రజలు డోర్ల దగ్గర నిలబడి ఉండటంతో గమనించిన కలెక్టర్ వాళ్ల కోసం కూర్చోవడానికి కుర్చీలు ఏర్పాటు చేశారు 21 మంది కూర్చునేటట్టుగా ప్రజల కోసం అందించారు కెమెరాకు కలెక్టర్‌కు ప్రజలు అభినందనలు తెలిపారు.

## షాదీ మంజిల్‌లో పెండింగ్ పనులు పూర్తి చేయండి

### - త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి రావాలి



**నెల్లూరు, జులై 19, ప్రభాతవార్త –వైద్యం** నెల్లూరు నగరంలోని జెండా వీధిలో గల షాదీ మంజిల్ నిర్మాణంపై గోమతి నగర్ లోని మంత్రి నారాయణ క్యాంపు కార్యాలయంలో నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ నందన్‌తో ఏపీ వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ షాదీ మంజిల్‌ను పేదవారి కోసం నిర్మించామని అది పేదవారికి ఉపయోగపడాలని అన్నారు. షాదీ మంజిల్‌లో పెండింగ్‌లో ఉన్న పనులన్నీ త్వరితగతిన పూర్తి చేసి వెంటనే ప్రజల అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. అనంతరం వక్ఫ్‌బోర్డు కు సంబంధించిన పలు కీలక అంశాల గురించి చర్చించారు.

## ఆగష్టు 1,2 వ తేదిలలో భారీగా జాబ్ మేళా : మంత్రి ఆనం

**చేజర్ల జులై 19 ప్రభాతవార్త** ఆత్మకూరు ఇంజినీరింగ్ కళాశాలలో ఆగష్టు 1,2 తేదిలలో భారీ జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా మండలంలోని పెరమళ్ళపాడు వ్యవసాయ క్షేత్రంలో శనివారం నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిన సందర్భంగా సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నియోజకర్గంలో 87.26 గృహాలను సందర్శిం చామని తెలిపారు.నియోజకవర్గంలో 86696 కుటుంబాలు ఉండగా 75619 కుటుంబాలను కలవడం జరిగిందని అన్నారు.ఈనెలాఖరకు వందశాతం గృహాలను సందర్శించి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ ఫలాలను వివరించుచున్నామని తెలిపారు. ఈ ఏడాదిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయడు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నారని తెలి పారు. ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లు పెంచి ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అలాగే మహిళలకు ఏడాదికి 3 సిలిండర్లను ఫ్రీగా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి నగదు ఇవ్వడం జరిగిందని అన్నారు. రైతులకు ఇబ్బంది కరంగా ఉన్న ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేయడం జరిగిందని అన్నారు. త్వరలో అన్నదాత సుఖీభవ అమలు చేస్తామని అలాగే ఆగష్టు 15న మహిళలకు ఆర్టీసిలోఉచితంగా ప్రయాణం చేయన్నుట్లు తెలిపారు. మెట్ట ప్రాంత యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పన ప్రధాన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ఆగష్టు 1,2 తేదిలలో భారీగా జాబ్ మేళ నిర్వహించ నున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్కిల్ డవలప్‌మెంట్ కార్పోరేషన్ ఆద్వర్యంలో మంత్రి నారా లోకేష్ సహకారంతో జాబ్ మేళాకు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు.జాబ్ మేళాలలో అన్ని రకాల అర్హత కలిగిన యువత యువకులు భారీ సంఖ్యలో హాజరు కా వాలని కోరారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోని ఉద్యోగాలు పొందాలని కోరారు. సుమారు 60కి పైగా ప్రముఖ కంపెనీలు పాల్గోని వారికి అవ సరమైన ప్రతిభ గల యువతి యువకులకు ఉద్యో గులుగా నియమ ఇంచుకునేందుకు ముందుకు వచ్చాయని తెలిపారు. ఆత్మకూరులో ప్రభుత్వ ఐటిఐ,పాలిటిక్నెకు ,ప్రవేటు ఇంజనీరింగ్ కళాశాలలో విద్యనభ్యసించి ఖాళీగా ఉన్న ప్రతి ఒక్కరికి ఉపాధీ కల్పించేందుకు జాబ్ మేళా నిర్వహిస్తున్నామని అన్నారు. సాఫ్ట్ వేర్ ఉద్యోగులు కూడా జాబ్ మేళాలో పాల్గోంటున్నారని సుమారు 3 వందలపైగా సాఫ్ట్ వేరు ఉద్యోగాలు కల్పించేందుకు సిద్దంగా ఉన్నట్లు తెలిపారు. జాబ్ మేళా పై ఆత్మకూరు ఆర్‌డిఓ పావనీ అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.జిల్లాలోని ప్రజా ప్రతినిదులు,అధికారులు, ఈ జాబ్ మేళా పట్ల ముమ్మర ప్రచారం కల్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు జి. సతీష్‌రెడ్డి,జిల్లా మంత్రి పొంగూరు నారాయణ,ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్, జిల్లా ఎస్‌పి అధికారులు అందరు కలిసి జాబ్ మేళా విజయవంతం చేయాలని కోరారు.టిడిపినాయకులు తాళ్లూరు గిరినాయుడు, కె. రవీంద్రరెడ్డి తదిరులు పాల్గోన్నారు.



## ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపనకు కృషి : డీఆర్ఓ హుస్సేన్





**నెల్లూరు కలెక్టరేట్, జులై 19, ప్రభాతవార్త** శనివారం స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ కార్యాలయంలో పరిసరాలు మొత్తం శుభ్రం చేసి ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపనకు అందరు కృషి చేయాలని నెల్లూరు డిఆర్‌ఓ హుస్సేన్ సాహెబ్ అన్నారు నెల్లూరు కలెక్టర్ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా డిఆర్ హుస్సేన్ సాహెబ్ గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సింగల్ యూస్ ప్లాస్టిక్ వాడకుండా వెంట గుడ్డ సంచులు తీసుకొని వెళ్లాలని అన్నారు స్వర్ణాంధ్ర కార్యక్రమం ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వ్యర్థాలతో పర్యావరణానికి ముప్పు : ఎమ్మెల్యే




**వింజమూరు, జులై 19, ప్రభాతవార్త** ప్లాస్టిక్ వ్యర్థాలతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొన్నారు. స్థానిక బంగ్లా సెంటర్ నుడి జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల వరకు సర్పంచ్ నల్లగొండ సృజన, ఉపసర్పంచ్ గుణం సుశీల, పంచాయతీ కార్యదర్శి రామా రావు ఎంఈఓ మధుసూదన్‌రెడ్డి, బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీహెచ్ మాలకొండయ్య ఇతర నాయకులతో విద్యార్థులతో కలిసి స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ ప్రతి నెల మూడో శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. మానవాళికి పెనుముప్పుగా మారిన ప్లాస్టిక్‌ను రూపుమాపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్మాత్మకంగా ప్రతి నెల వివిధ అంశాలపై కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తుందన్నారు. ఎలక్ట్రికల్ వ్యర్థాలతో జరిగే పర్యావరణానికి ముప్పు ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడం పర్యావరణ ముప్పు వాటిల్లకుండా చూసే బాధ్యత అధికారులతో పాటు ప్రజలందరిపై ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్తు తరాలకు సంభవించే నష్టాలను గుర్తించి వాటిని రీ సైక్లింగ్ చేసే చర్యలు చేపడుతుందన్నారు. పంచాయతీ అధికారులు తీసుకోవాల్సిన యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకుని బాధ్యతగా పని చేయాలన్నారు. ప్లాస్టిక్ భూతంకు ఎంతో మంది క్యాన్సర్ భారిన పడి ప్రాణాలను కోల్పోవాల్సి వస్తుందన్నారు. కనుక ప్రతి ఒక్కరు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో పాల్గొని పర్యావరణం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటాలన్నారు. మనం వాడేసిన ప్లాస్టిక్ బ్యాగులను మూగ జీవాలు తిని మృత్యువాత పడుతున్నా యన్నారు. ప్రతి ఒక్కరూ జ్యూట్ బ్యాగ్‌లను వాడడం మంచిదన్నారు. పట్టణంలోని పలు దుకాణాల వద్దకు వెళ్లి ప్లాస్టిక్ బ్యాగులను వాడొద్దని సూచించారు. బాలురు ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కిచెన్ గార్డెన్‌ను పరిశీలించారు. కిచెన్ గార్డెన్‌ను ప్రతి పాఠశాలలో ఏర్పాటు చేస్తే స్వచ్ఛమైన ఆకు కూరలతో కూరగాయాలతో మధ్యాహ్న భోజనంకు ఎంతగానో ఉయోగపడతాయన్నారు. అనంతరం వింజమూరు పట్టణంలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన సంక్షేమం అభివృద్ధి పనులను ప్రజలకు ఎమ్మెల్యే వివరించారు. కరపత్రాలు అందించారు. నెలకొన్న డ్రైనేజీ సమస్య అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి అధికారులు, నాయకులతో ఎమ్మెల్యే చర్చించారు. అదే విధంగా బంగ్లా సెంటర్లోని చికెన్ దుకాణాలు తరలించే విధంగా నిర్ణయం స్థానిక నేతలు ఒక కమిటీ ద్వారా తీసుకోవాలని సూచించారు. అనంతరం ఉప సర్పంచ్‌గా ఎన్నుకోబడిన గుణం సుశీల ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్చం అందజేసి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మంచాల శ్రీనివాసులు నాయుడు, వనిపెంట వెంకట సుబ్బారెడ్డి, జూపల్లి రాజారావు, ఆనంగి రమణయ్య, కోడూరు నాగిరెడ్డి, గురజాల వాసు నాయుడు, దేగ మధుయాదవ్, బండారు సత్యనారాయణ, పాములపాటి మాల్యాద్రి, దొరస్వామి నాయుడు, గువ్వల కృష్ణారెడ్డి, ఎస్‌కే ఖాజావలి, చేబ్రోలు వసంతరావు, జయలక్ష్మి, చాట్ల కృష్ణారెడ్డి, చాట్ల రమేష్‌రెడ్డి, చిన్న రాఘవరెడ్డి, ఇతర నాయకులు ఉపాధ్యాయ బృందం ఐసీడీఎస్ సీడీపీఓ పద్మజాకుమారి, అంగన్‌వాడీ కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కావలి సుకుమార్‌రెడ్డి తల్లి ఉత్తర క్రియలకు హాజరైన వేమిరెడ్డి



**నెల్లూరు, జులై 19, ప్రభాతవార్త –వైద్యం** కావలి సుకుమార్‌రెడ్డి తల్లి ఇటీవల శివైక్యం చెందడంతో ఆమె ఉత్తర క్రియలకు శనివారం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సుకుమార్ రెడ్డిని పరామర్శించిన వేమిరెడ్డి తల్లి లేని లోటు తీర్చలేనిదని, ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## కుటుంబాలను దత్తత తీసుకోవాలని

### - అడ్మిన్లతో కమిషనర్ పి4 నీడ్ అసిస్మెంట్ సర్వే అవగాహన సదస్సు

### - కమిషనర్ వై.ఓ. నందన్



**నెల్లూరు కార్పొరేషన్,జులై 19 ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థలోని కమాండ్ కంట్రోల్ నందు కమిషనర్ నందన్ వార్డ్ అడ్మిన్స్ సెక్రటరీలతో పి4 నీడ్ అసెస్మెంట్ సర్వే పై అవగాహన కల్పించి పి4 మార్గదర్శలను గుర్తించి బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలని కమిషనర్ వై. ఓ నందన్ తెలియజేశారు. శనివారం కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ హాల్‌ఏర్పాటు చేసిన సమీక్షలో కమిషనర్ మాట్లాడుతూ నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో ఎక్కువ మంది మార్గదర్శకులు ఉండాలని వివరించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ డైరెక్టర్ మాధురి సెక్రటరీ శ్రీలక్ష్మి స్వర్ణాంధ్ర 2047 నెల్లూరు సిటీ విజన్ టీం , వార్డ్ అడ్మిన్లు పాల్గొన్నారు

## ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తాం : ఎమ్మెల్యే



**విడవలూరు, జులై 19, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇంటింటికి తెలుగుదేశం సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు తెలియజేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న పథకాలపై శ్రీకర చుట్టినట్లు ఆమె తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యురాలు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. శనివారం చౌక చర్ల, దంపూరు పంచాయతీల్లో ప్రజలు ఎమ్మెల్యే రాకతో ప్రజలు పెద్ద స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కనీస మౌలిక వసతులకు నోచుకోని గ్రామాలను అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని కోవూరు ఎమ్మెల్యే ఆ గ్రామాలను పర్యటించారు. స్థానిక టిడిపి, కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి గడప గడపకు వెళ్లి తిరిగి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో సాధించిన అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ఆమె ప్రజలకు వివరించారు. ఇళ్ళు, ఇళ్ల స్థలాలు లేని పరిస్థితిని పరిశీలన చేయడం జరిగింది ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పేదల సొంతింటి కల సాకారం నెరవేరుస్తామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి రాగానే రైతులకు ప్రయోజనం చేకూర్చే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసిన విషయాన్ని ప్రజలకు గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో అమలు చేసిన పెన్షన్ పెంపు, దీపం 2, మత్స్యకార సేవలో, తల్లికి వందనం తదితర సంక్షేమ పథకాల గురించి ఆమె ప్రజలకు తెలియజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరుపై ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ఈ నెలలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు 20 వేల రూపాయల ఆర్థిక సాయం అందిచడంతో పాటు ఆగస్ట్ 15 వ తేదీ నుంచి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించబోతున్నట్టు ఆమె వెల్లడించారు. పార్టీ ప్రతిపక్షంలో వున్నపుడు జండా మోసిన కార్యకర్తల కష్ట ఫలితంగానే ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిచానని, ఏ సమస్య వున్నా తనతో స్వయంగా చెప్పాలని ఎవరూ నిరాశ చెందవద్దని కోరారు. కోవూరు ప్రజల ఆదరాభిమానాలే తన బలమన్నారు. కోవూరు నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ఎన్నికల సందర్భంగా చేసిన ప్రతి వాగ్దానం అమలు చేస్తానని ప్రజలకు హామీ యిచ్చారు. గత ప్రభుత్వం కొత్త రోడ్లు వేయకపోగా అక్రమంగా తవ్విన గ్రావెల్ భారీ వాహనాలలో తరలించడం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు ధ్వంసం చేశారన్నారు. భావితరాల బంగారు భవిషత్తు కోసం విద్యాశాఖ మంత్రి లోకేష్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాన భోజన పథకం ద్వారా నాణ్యమైన భోజనంతో పాటు సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరిట స్టడీ కిట్స్ అందిస్తున్నారన్నారు. గ్రామీణ సమస్యలపై స్థానిక నాయకులు అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని పరిష్కరించాలని ఎమ్మెల్యే నాయకులకుతో హితవు పలికారు. ఈ కార్యక్రమంలో టిడిడి మండల అధ్యక్షులు ఏటూరి శ్రీహరి రెడ్డి, టిడిపి నాయకులు బెజవాడ వంశీకృష్ణా రెడ్డి, అడపాల శ్రీధర్ రెడ్డి, శ్రీదర్ నాయుడు, పూండ్ల అచ్యుత్ రెడ్డి, పాశం శ్రీహరి రెడ్డి,మురళి రెడ్డి, ఒగు నాగేశ్వర రావు, విజయ రాఘవన్, మాజీ సర్పంచులు సమాధి కృష్ణవేణి, శ్రీనివాసులు, చౌకచర్ల, దంపూరు సర్పంచులు సురేందర్ రెడ్డి, కొల్లు చిన్న వెంకయ్య, అరగల వినోద్, ఈదురు సురేష్, గరితోటి హరి, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పీలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమం

### - పరిసరాలు మొత్తం శుభ్రం చేసిన ఆనం అరుణమ్మ, జడ్పీ సీఈఓ మోహన్ రావు




**నెల్లూరు కలెక్టరేట్, జులై 19, ప్రభాతవార్త** శనివారం స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగం గా, జిల్లా పరిషత్ కార్యాల యం లో పరి సరాలు మొత్తం శుభ్రం చేసి ప్లాస్టిక్ రహిత సమాజ స్థాప నకు అందరు కృషిచేయాలని, జి ల్లా పరిషత్ చైర్ప ర్సన్ ఆరణమ్మ జడ్పీ సీఈవో మోహన్ రావు అ న్నారు. నెల్లూరు జడ్పీ కార్యాల యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా సింగల్ యూస్ ప్లాస్టిక్ వాడకుండా వెంట గుడ్డ సంచులు తీసుకొని వెళ్లాలని అన్నారు. స్వర్ణాంధ్ర కార్యక్రమం ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలి అన్నారు. అనంతరం సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## అన్నపూర్ణమ్మ ఉత్తరక్రియలకు పోటేత్తిన అభిమానులు



**కావలిరూరల్, జులై19 ప్రభాతవార్త** కావలి వ్యవసాయ మార్కెటింగ్ కమి టి మాజీ ఛైర్మన్ మన్నెమాల సుకుమార్‌రెడ్డి మాతృమూర్తి అన్న పూర్ణమ్మ ఉత్తరక్రియలకు శనివారం అభిమా నులు భారీగా తరలిరావడం జరిగింది. ఈ నెల 3వ తేదీన అన్న పూర్ణమ్మ స్వర్గస్తులైనందున ఆమె ఉత్తరక్రియల కార్యక్రమం మన్నె మాల సుకుమార్‌రెడ్డి నివాసంవద్ద ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కావలి నియోజ కవర్గంలోని అన్ని గ్రామాలలోని మన్నెమాల సుకుమార్‌రెడ్డి అభిమానులు, పరిచయస్తులు, ప్రముఖులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు వేలాదిగా తరలివచ్చి ఆమె చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివా ళులర్పించడం జరిగింది. అనంతరం పలువురు సుకుమార్‌రెడ్డిని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## పారిశుద్ధ్య కార్మికులను గౌరవించుకోవడం సంతోషం

### - కార్మికులకు గౌరవంగా సన్మానం : జిల్లా కలెక్టర్





**నెల్లూరు కలెక్టరేట్, జులై 19, ప్రభాతవార్త** స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులను గౌరవించుకోవడం ఎంతో సంతోషదాయకమని జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ తెలిపారు. ప్రతి నెలా మూడో శనివారం జరిపే స్వచ్ఛాంధ్ర దివస్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పంచాయతీలు, మున్సిపల్ కేంద్రాల్లో పనిచేసే 25 మంది పారిశుధ్య కార్మికులతో కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్లో జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమావేశమై, వారి సాధకభాదలు తెలుసుకుని వారిని సగౌరవంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలంతా నిద్ర లేవకముందే పారిశుధ్య కార్మికుని భాధ్యతలు మొదలవుతాయన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే మొదటి వ్యక్తి పారిశుధ్య కార్మికుడేనని అన్నారు. గత ఆరు నెలలుగా మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల నిర్వహణలో ప్రధాన భూమిక పారిశుధ్య కార్మికులదేనన్నారు. అనేక వ్యాధులకు మూల కారణమైన సైడు కాలువల చెత్తను ఎప్పటికప్పుడు తొలగించే కార్మికుల సేవలు వెలకట్టలేనివన్నారు. అందుకనే వారితో సమావేశమై, వారిని సన్మానించడం సముచితమని భావించి కార్యక్రమం ఏర్పాటు చేసామన్నారు. జిల్లాలో స్వచ్ఛతా కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అందరం కలసి కృషి చేద్దామన్నారు. అదేవిధంగా తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా అందించేవిధంగా ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు విరివిగా బ్యాంకు రుణాలు అందించేందుకు కృషి చేస్తామన్నారు.

**- గ్రామీణ ప్రజల త్రాగు నీటి, పారిశుధ్య సమస్యలపై ప్రజలు ఫిర్యాదు చేయుటకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు**

గ్రామ స్థాయిలో త్రాగు నీటి, పారిశుధ్య సమస్యలపై ప్రజలు ఫిర్యాదు చేయుటకు గాను జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో టోల్ ఫ్రీ నెంబర్ 1800 4250017 ఏర్పాటు చేసినట్లుగా కలెక్టర్ తెలిపారు. కావున జిల్లాలోని ప్రజలకు వారి వారి గ్రామాలలోఏమైనా త్రాగునీటి, పారిశుధ్య సమస్యలు ఉన్నఈ నెంబర్‌కు ఫోన్ చేసి వారి సమస్యలు తెలియజేసిన, సంబందిత అధికారులు తక్షణమే స్పందించి వారి సమ స్యల పరిష్కారానికి కృషి చేస్తారని,ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసినదిగాకోరారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులను శాలువాతో సన్మానించి వారికి అవసరమైన రక్షణ పరికరాల కిట్టును అందజేశారు.అదే విధంగా స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో తమవంతు సేవలందించిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు గోను చిట్టిబాబు, గులాం షఫీ అహ్మద్, గడ్డం శశి తదితరులను జిల్లా కలెక్టర్ సన్మానించారు.

## ప్లాస్టిక్ ఉత్పత్తులకు ప్రత్యామ్నాయ వస్తువులనే వినియోగించండి

### - “స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర” కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కండి

### - కమిషనర్ వై.ఓ నందన్



**నెల్లూరు కార్పొరేషన్ జులై 19 ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిన సింగల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల స్థానంలో ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించాలని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ పిలుపునిచ్చారు.“స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర” కార్యక్రమం నిర్వహణలో భాగంగా నెల్లూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో “ఎండింగ్ ప్లాస్టిక్ పొల్యూ షన్” అంశంపై శనివారం నాడు కొత్త కాలువ సెంటర్, డీజీపీ కళ్యాణమండపం, వి బి ఎస్ హై స్కూల్ సెంటర్, అన్నమయ్య సర్కిల్, అయ్యప్ప గుడి, డైకాస్ రోడ్ గౌతమ్ రెడ్డి విగ్రహం కూడలి, ఈ.ఎస్.ఆర్.ఎం స్కూల్, మహబూబ్ ఖాన్ పార్క్, నర్తకి సెంటర్, పి.ఎం.ఆర్ స్కూల్, సెయింట్ జోసెఫ్ హాస్పిటల్ సం తపేట రోడ్డు, జనార్దన్ రెడ్డి కాలనీ నాలుగు రోడ్ల కూడలి ప్రాంతాలలో వివిధ విభాగాల ఉన్నతాధికారుల నేతృత్వంలో స్వచ్ఛత కార్యక్రమాలను నిర్వహించారు.చిల్డ్రన్స్ పార్క్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో అధికా రులతో కలిసి కమిషనర్ పాల్గొని స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను చేయించారు. ఈ సందర్భంగా కమిషనర్ మా ట్లాడుతూ ఒకసారి వాడి పడేసే సింగల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి జరుగుతున్న హాని గురించి ప్రజలందరూ అవగాహన పెంచుకోవాలని తెలిపారు. ప్లాస్టిక్ ఉత్పత్తులకు ప్రత్యామ్నాయంగా జౌళి, నార గుడ్డ సంచులను ప్రతిరోజు కూరగాయలు ఇతర సరుకుల కోసం వాడుకుంటూ పర్యావరణహితానికై తోడ్పడాలని కమిషనర్ ప్రజలకు సూచించారు. నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తుల క్రయవిక్రయాలు, రవాణా, నిల్వ తదితర అన్ని అంశాలపై కఠిన చర్యలను అమలు చేయనున్నట్లు కమిషనర్ ప్రకటించారు. ప్రత్యేక బృందాల ద్వారా దుకాణాలు, గోదాములు, తయారీ కేంద్రాలపై ఆకస్మిక దాడులను నిర్వహించి భారీ జరిమానాలు విధించనున్నామని, కొన్ని ప్రత్యేక సందర్భాలలో చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి నెల మూడో శనివారం చేపడుతున్న “స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర” కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములై “స్వచ్ఛ నెల్లూరు“ సాకారానికి కృషి చేద్దామని కమి షనర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఇంజనీరింగ్ విభాగం ఎస్ ఈ రామ్మోహన్ రావు, ఈ.ఈ శేషగిరిరావు, ఎ డి.హార్టికల్చర్ నరసింహా రావు ,మెప్మా పిడి లీలారాణి , నగరపాలక సంస్థ సిబ్బంది, వార్డు సచివాలయ కార్యదర్శులు, పాల్గొన్నారు.

## ప్రభాతవార్తకు స్పందన



**కొడవలూరు, జులై 19, ప్రభాతవార్త :** మండలంలోని నార్త్ రాజుపాలెం పంచాయతీ చంద్రబాబు నాయుడు కాలనీలో సైడ్ కాలువల్లో పూడిక తీయకపోవడంతో దుర్వాసన వెదజల్లు తుందని కథనం (ప్రభాతవార్త)లో శనివారం ప్రచురించడంతో స్పందించిన పంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బందిచే సైడ్ కాలువలలో పూడిక తొలగించి, దోమలు నివారణకు, దుర్వాసనకు, బ్లీచింగ్, స్ప్రే చేశారు. 12వ వార్డు ప్రజలు ప్రభాతవార్తను అభినందించారు.

## పోలీసు స్టేషన్‌లో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**వింజమూరు, జులై 19, ప్రభాతవార్త :** వింజమూరు పోలీసు స్టేషన్లో మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్సై వీర ప్రతాప్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందిచే స్టేషన్ పరిసరాలను స్టేషన్ ఆవరణలో ఉన్న చెత్తను తొలగించి పరిశుభ్రంగా ఉంచారు. అలాగే స్టేషన్లో ఉన్న మొక్కల పాదులకు నీరు పట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే సమాజం పరిశు భ్రంగా ఉంటుందని తద్వారా ఆరోగ్యం ప్రభావిల్లుతుందని ఆయన అన్నారు. పరిసరాలు కలుషితం కాకుండా చూసుకోవడానికి మనందరం కృషి చేయాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఉన్నారు.

## కొండబిట్రగుంట లో ఉచిత వైద్యశిబిరం

**బిట్రగుంట జులై 19 ప్రభాతవార్త:** బోగోలు మండలం కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి సన్నిధిలో శనివారం ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం నిర్వహించారు. చెన్నై కి చెందిన ప్రముఖ వైద్యులతో రోగుల ను పరీక్షించి మందులను పంపిణిచేశారు. ఈ కార్యక్రమం కు దేవస్థాన సిబ్బంది సహకారం అందిం చారు.

## వ్యవసాయ కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవం



**ఉదయగిరి, జులై 19, ప్రభాతవార్త :** మేకపాటి గౌతంరెడ్డి ప్రభుత్వ వ్యవసాయ కళాశాలలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవం నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులతో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జి.కృష్ణారెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వలన పర్యావరణానికి కలిగే నష్టాలను వివరించారు. అదే విధంగా యూరప్‌లో ప్లాస్టిక్ రీసైక్లింగ్ చేస్తున్న విధానాలను విద్యార్థులకు వివరించారు. ఆహార పదార్థాలను ప్లాస్టిక్ పాత్రలో నిల్వ చేయడం ప్యాకింగ్ చేయడం అనారోగ్యాలకు దారి తీస్తుందని అలాంటి అంశాలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. పౌరులు సామాజిక బాధ్యతతో నడుచుకోవాలని సూచించారు. సేవ్ ఎన్విరాన్మెంట్ బ్యాన్ ప్లాస్టిక్ అనే నినాదాలు చేశారు. అనంతరం విద్యార్థుల చేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. జాతీయ సేవా పథకం అధికారి డాక్టర్ జి.రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బోధన సిబ్బంది ప్రొఫెసర్ రఘునాథరెడ్డి, డాక్టర్ కిషన్ తేజ్ మునీర్ భాష, వెంకటేశ్వర్లు, రమణతో పాటు బోధన నేత సిబ్బంది రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోనలో లక్ష్మీ నృసింహుని నిత్యాన్న ప్రసాదానికి రూ.1,31,250 విరాళం



**పెంచలకోన(రాపూరు), జులై19ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహుని నిత్యాన్నదాన ప్రసాదానికి శనివారం దాతలు రూ.1,31,250 విరాళం ఆందజేశారు. కోనకు వచ్చి స్వామి వారిని దర్శించుకున్న భక్తులు కడప టౌన్ వాస్తవ్యులు పెరుభోట్ల పద్మనాభయ్య, త్రిపుర కుమారి గార్లు రూ. 1 లక్ష విరాళాన్ని ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డికి అందజేశారు. అలాగే నెల్లూరు జిల్లా సైదాపురం మండలం, ఊటుకూరు గ్రామానికి చెందిన మలినేని సాయి, తల్లితండ్రులు శ్రీరాములు,లక్ష్మీ గార్లు రూ.31,260 విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సీనియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ తదితరులున్నారు.

## గ్రామాల అభివృద్ధికి సహకరించండి



**వరికుంటపాడు, జులై19, ప్రభాతవార్త:** మండలంలో వున్న అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి గ్రామాల అభివృద్ధికి సహకరించండని జట్పిటిసి సభ్యులు రావెళ్ళ నాగేంద్ర,ఎంపిపిగవదకట్ల వెంకటలక్ష్మమ్మలు అన్నారు.శనివారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి గవదకట్ల వెంకటలక్ష్మమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈసమావేశానికి మొక్కుబడిగ ప్రజా ప్రతినిధు లేకాక వివిద శాఖల అదికారులు హాజరుకావడం చర్చనియాంశంగ మారింది.వివిదశాఖల పనితీరు అమలు చేస్తున్న కార్యక్రమాలపై వివరిం చారు. ఈసందర్బంగ జట్పిటిసి రావెళ్ళ నాగేంద్ర మాట్లాడుతు రాష్టంలో సుపరిపాలన సాగుతుందని చెప్పిన ప్రతి వాగ్దానాన్ని కూటమి ప్రభుత్వం నెరవేర్చుతుందన్నారు. మండ లంలో వున్న అదికారులు ప్రజాప్రతి నిదులు సహకరించి అభివృద్దిలో భాగస్వాములు కావాలన్నారు.పి 4,జల జీవన మిషన్ పనులు వేగవంతం చేయాలని సూసించారు.సమావేశ అనంతరం ఎంపిడిఒ కార్యాలయ ప్రాంగణంలో స్వర్ణాంధ్ర, స్వశ్చాంధ్ర కార్యక్రమంలో భాగంగ ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతమొందిద్దామంటు ప్రతిజ్ఞ చేశారు. కార్యాలయ ఆవరణలో వున్న చెత్త,చెదారం ఏరివేశారు.ఈకార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీనివాసు లరెడెవైస్ ఎంపిపి దేవన బోయిన మ ధు, ఆర్‌డబ్లుఎస్ ఎఇ బ్రహ్మయ్య,పిఆర్ఎఇ మనోహర్,ఎపిఒ ఆజాం ఖాన్,ఎపిఎం సుధాకర్‌రావు, ఎంఇఒటు రమణయ్య,వైద్యాదికారిణి ఆయేషలతోపాటు పంచాయతి కార్యాద ర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిషేదిద్దాం.. పర్యావరణ అభివృద్ధికి పాటుపడదాం

– పొదలకూరు ఎస్.ఐ హనీఫ్



**పొదలకూరు, జులై 19, ప్రభాతవార్త :** స్వర్ణాంధ్ర స్వచ్ఛఆంధ్ర విజన్‌లో భాగంగా ముఖ్య మంత్రి పిలుపుతో జిల్లా ఎస్పీ సూచనల మేరకు జులై మూడవ శనివారం ప్లాస్టిక్ వాడకం నిషేధం పొదలకూరు సబ్ ఇన్స్పెక్టర్ మహ్మద్ హనీఫ్ ఆధ్వర్యంలో స్థానిక విజ్ఞాన్ జూనియర్ కళాశాల విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పోలీస్ స్టేషను నుంచి పంచాయతీ బస్టాండ్ వరకు, తిరిగి పోలీస్ స్టేషన్ వరకు కొనసాగింది. అనంతరం విద్యార్థుల చేత ప్లాస్టిక్ నిషేధం పై ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై హనీఫ్ మాట్లాడుతూ ఇందులో భాగంగా పట్టణ ప్రజలు ప్లాస్టిక్ వాడకుండా కావున జ్యూట్ బ్యాగులు క్లాత్ బ్యాగులు ఉపయోగించుకోవాలని కోరారు. హోల్ సేల్ ప్లాస్టిక్ వ్యాపారస్తులకు ఆల్టర్నేటివ్ ప్లాస్టిక్స్, బయోడిగ్రేడబుల్ ప్లాస్టిక్స్, జ్యూట్ బ్యాగ్స్, క్లాత్ బ్యాగ్స్ వంటివి సమకూర్చుకోవాలని కోరారు. తినే ఆహార పదార్థాలను ప్లాస్టిక్ వస్తువులలో ప్యాక్ చేయడం వలన హానికారక క్యాన్సర్ కారకాలు, ఆహార పదార్థాలలో చేరి తీవ్ర అనారోగ్యాలు వచ్చే అవకాశం ఉన్నందని ప్రజలందరూ గమనించాలన్నారు. విజ్ఞాన్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ అన్నం.సుబ్బారావు మాట్లాడుతూ ప్లాస్టిక్ అంతం పై, ప్లాస్టిక్ రహిత సమాజం పై ప్రజలకు అవగాహన కలిగివుండాలన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం పై ప్రత్యేక డ్రైవ్లు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జెండాదిబ్బలో సుపరిపాలనలో తొలిఅడుగు



**సంగం జులై 19 ప్రభాతవార్త :** సంగం మండలం జెండాదిబ్బ గ్రామంలో రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమానికి టిడిపి నాయకులు శ్రీకారం చుట్టారు. మండల పార్టీ అద్యక్షలు బాణా శ్రీనివాసులురెడ్డి సూచనల మేరకు ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణి చేయడం జరిగిందని అన్నారు. అలాగే కూటమి ప్రభుత్వం అందజేస్తున్న సూపర్ సిక్స్ పథకాల గురించి వివరిస్తు ఇంటింటికి కరపత్రాలు పంపిణి చేసినట్లు తెలిపారు.ఆగష్టు 15 నుండి ఉచిత బస్సు,తల్లికి వందనం,మహిళలకు మూడు సిలిండర్లు ఉచిత గ్యాస్,, రైతులకు సంబందించి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు వంటి వాటిని అమలు చేయడంతో ప్రజలు విశేషంగా ఆదరిస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో టిడిపినాయకులు నెల్లూరు పెంచలయ్య, గువ్వాడి చంద్రశేఖర్,తాళ్లూరు కిషోర్, సయ్యద్ సన్నావుల్లా, పఠాన్ పయాజ్, కోసూరు ఈశ్వరయ్య నాయకులు పాల్గొన్నారు.

## పంట కాలువ ఆక్రమణలు తొలగించాలని రైతుల డిమాండ్



**మనుబోలు జులై 19 ప్రభాతవార్త :** స్థానిక అంబేద్కర్ నగర్ పక్కనే ఉన్న ప్రధాన పంట కాలువను ఒ వ్యక్తి ఆక్రమించి ఇంటి నిర్మాణానికి అవసరమైన పిల్లర్లలను నిర్మించాడని రైతులు తెలిపారు. రైతులు ముందుగా కాలువ వద్ద ఆక్రమణలు లేకుండా ఇంటి నిర్మాణం చేసుకోవాలని హెచ్చరికలు జారీ చేసిన పట్టించుకోకుండా ఇంటి నిర్మాణం పిల్లర్లను ఏర్పాటు చేశాడని రైతులు పేర్కున్నారు. 2 వేల ఎకరాలకు సంబందించిన పారుదల కాలువను ఆక్రమిస్తే రాబోవు రోజుల్లో రైతాంగం తీవ్రంగా నష్ట పోతుందని వాపోయారు. అక్రమాలపై ఇరిగేషన్ రెవిన్యూ అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకొని ఆక్రమణలను తొలగించాలని మనుబోలు రైతులు డిమాండ్ చేశారు.

## ఇస్కపాళెంలో స్వచ్ఛంద్ర- స్వచ్ఛ దివస్



**బుచ్చి జులై 19 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని ఇస్కపాళెం పంచాయితీలో స్వచ్ఛంద్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని గ్రామస ర్పంచ్ సిద్దయ్య,తెలుగుదేశం నాయకులు బత్తల హరికృష్ణా, సీనియర్ నాయ కులు కావలి వెంకటేశ్వర్లు, సెక్రటరీ నేతృత్వంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు ప్రజలందరు ప్లాస్టిక్ రహితంగా గ్రామాన్ని తీర్చిదిద్దేందుకు సహకరించాలని వారు కోరారు. పర్యావరణాన్ని కాపాడేందుకు కృషి చేయాలని పిలుపుని చ్చారు. ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్, కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆదేశాను సారం ఈకార్యక్రమాన్ని విధిగా నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశం నాయకులు తెలిపా రు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషిచేయాలి



**కావలిరూరల్, జులై19 ప్రభాతవార్త :** ప్రజలు ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషిచేయాలని కావలి డీఎస్పీ పి.శ్రీధర్ తెలియచేశారు. స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా కావలి డీఎస్పీ పి.శ్రీధర్ ఆధ్వర్యంలో శనివారం కావలి సబ్‌డివిజన్ పోలీసు సిబ్బంది, కావలి డీఎస్పీ కార్యాలయం వద్ద నుండి ఉదయగిరి బ్రిడ్జి సెంటర్‌వరకు జై స్వర్ణాంధ్ర, జై స్వచ్ఛాంధ్ర అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీని నిర్వహించడం జరిగింది. అక్కడ మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డీఎస్పీ పి.శ్రీధర్ మాట్లాడారు. ప్రజలు సమాజం నుండి ప్లాస్టిక్‌ను దూరంగా ఉంచవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలియచేశారు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్లాస్టిక్ వాడకం వలన వాతావరణ కాలుష్యం అవుతుందని, సముద్రాలు కలుషితమౌతాయని, జంతుజాలాలకు కూడా తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతాయని ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని అందువల్ల ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు ఫిరోజ్, గిరిబాబు, పాపారావు, వన్‌టౌన్ ఎస్ఐ సుమన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం



**నెల్లూరు సిటీ, జులై 19, ప్రభాతవార్త :** నేడు మూడో శనివారంలో నిర్వహించే స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్రలో భాగంగా నెల్లూరు చిల్డ్రన్స్ పార్క్ వద్ద మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేసారు. ప్లాస్టిక్‌ని వాడరాదని, దానివల్ల అనేక క్యాన్సల్ కరకమైన అనర్థాలు వస్తున్నాయని, క్లాత్ బ్యాగులను జ్యూట్ బ్యాగులను వాడాలని తెలియపరిచారు. ప్లాస్టిక్ నివారణకు పై సంఘ సభ్యులకు, సిబ్బందికి అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. లీలారాణి మాట్లాడుతూ ప్రతి సమైక్యలను సంఘంలోనూ ప్లాస్టిక్ యొక్క అనర్థాల గురించి వివరించాలని, ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించుటకు ప్రతి మహిళ ముందుకు రావాలని తెలియజేశారు. ప్రతి మహిళ కూడా గుడ్డ సంచులు ఉపయోగించి కూరగాయలు, ఇతర వస్తువులు కొనుగోలు చేసేలా చూడాలన్నారు. క్లాత్ బ్యాక్ గాని జ్యూట్ బ్యాగ్ గాని వాడడం ద్వారా పర్యావరణకు మేలు జాగుతుందన్నారు. ప్రతి ఇంట్లోనూ, ప్రతి ఆఫీస్‌లోను ప్లాస్టిక్ లేకుండా చేయాలన్నారు. ఈ సందర్భంగా ప్రతి కుటుంబం, సంఘ, సమైక్య పరిధిలో ప్లాస్టిక్ నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐబి అంకయ్య సిఎంఎం కవిత, జరీనా సివోలు, ఆర్పీలు, అధ్యక్షులు పాల్గొన్నారు.

## సాయం కోసం ఎదురుచూపులు



**ఉదయగిరి, జులై 19, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ స్థితిలో ఉన్న దంపతుల ఆర్థిక సహాయం కోసం సాయం చేసే దాతల కోసం ఎదురు చూస్తున్నారు. రెక్కాడితే గాని డొక్కు ఆడని నిరుపేద కుటుంబానికి కాలం చిన్న చూపు చూసి ఉదయగిరి మండలం జి.చెరువుపల్లి ఎస్సీ కాలనీకి చెందిన తంబలూరు చిన్న పెంచలయ్య భార్య సమతో కలిసి తమ సొంత పని మీద ఉదయగిరికి వచ్చి తిరిగి ఇంటికి వెళ్తుండగా ఈనెల 16వ తేదీన మార్గమధ్యంలోమోటారు బైక్ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదం వల్ల తలలోని మెదడు దెబ్బ తగిలి కుడి కాలు కుడి చేయి రెండు మూడు చోట్ల విరిగినవని వైద్యులు తెలియజేశారు. పాదం కూడా తీసివేసే పరిస్థితి ఉందని తెలియజేయడం వైద్యశాలలో మెరుగైన వైద్యం అందించాలంటే పది లక్షల రూపాయలు అవసరం అని చెప్పడం కుటుంబానికి మింగుడు పడటం లేదు. ప్రస్తుతం ఈ దంపతులిద్దరూ చెన్నైలోని విజయ హాస్పిటల్‌లో వైద్యం తీసుకుంటున్నారని బంధువులు తెలియజేశారు. బాధిత కుటుంబం అంత ఖర్చు చేసి వైద్యం అందుకునే పరిస్థితిలో లేదు కాబట్టి దాతలు స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేసి లేదా వైద్య పర్యావరణ సాయమైన అందజేసి దంపతులిద్దరూ ప్రాణాలు కాపాడాలని గ్రామస్తులు సైతం కోరుతున్నారు.

## అల్లూరులో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర ర్యాలీ




**అల్లూరు, జులై 19 ప్రభాతవార్త:** స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం అల్లూరు నగర పంచాయతీ కార్యాలయం నుండి పాత బస్టాండ్ సెంటర్ వరకు కమిషనర్ ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థులు. స్వచ్ఛంద సంస్థ సభ్యులు. ఉపాధ్యా యులు. నగర పంచాయతీ సిబ్బంది ప్లాస్టిక్ వాడటం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా పాత బస్టాండ్ సెంటర్లో మానవహారం నిర్వహించారు ఈ సందర్భంగా కమిషనర్ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడటం వల్ల మానవాళికి ముంపు ఏర్పడుతుందని. ముఖ్యంగా ప్రజలు ప్లాస్టిక్ తో తయారుచేసిన కవర్లు. ప్లేట్లు. టీ కప్పుల లో వేడి ఆహార పదార్థాలు తినటం వల్ల ప్లాస్టిక్ కరిగి మన శరీరంలో ప్రవేశిస్తుందని తద్వారా క్యాన్సర్ వచ్చే అవకాశం ఎక్కువ గా ఉందని అదేవిధంగా మనం వాడిపడేసిన ప్లేట్లు. టీ కప్పులు. కవర్లను మూగజీవాలు తినడం వల్ల వాటి ఆరోగ్యం దెబ్బతిని చనిపోతున్నాయని దయచేసి ప్రజలందరూ ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కడంటే అక్కడ పడేయకుండా చెత్తబుట్టలను ఉపయోగించి పారిశుద్ధ్య సిబ్బందికి సహకరించాలని ప్లాస్టిక్ తో ఏర్పడే కాలుష్యమును అంతం చేసేందుకు ప్రజలందరూ తమ వంతు సహకారం అందించాలని తెలిపారు. అదేవిధంగా అల్లూరు మండల పరిధిలోని పురిణి పంచాయతీలో డిప్యూటీ మండల ప్రజా పరిషత్ అధికారి పెంచల వీరేంద్ర ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్లాస్టిక్ వ్యర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డి డి ఓ వరప్రసాద్. స్వచ్ఛంద సభ్యులు పి. కృష్ణయ్య. ఉపాధ్యాయులు. నగర పంచాయతీ సిబ్బంది. విద్యార్థులు పాల్గొన్నారు .

## తహసిల్దారు కార్యాలయంలో స్వచ్ఛంద్ర,స్వచ్ఛదివస్



**సంగం జులై 19 ప్రభాతవార్త :** సంగం తహసిల్దారు కార్యాలయంలో స్వచ్ఛంద్ర –స్వచ్ఛదివస్ కార్యక్రమాన్ని తహసిల్దారు సోమ్లానాయక్ నేతృత్వంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కార్యాలయంలో రికార్డు రూమ్ క్లీన్ చేశారు.రికార్డు కార్యాలయాన్ని శుభ్రంగా తయారు చేశారు. అలాగే కార్యాలయం మొత్తం శుభ్రం చేశారు. పరిసర ప్రాంతాలన్ని కూడా రెవిన్యూ సిబ్బంది పూర్తి స్దాయిలో శుభ్ర పరిచారు.

## సీఎం చంద్రబాబును కలిసిన సోమిరెడ్డి



**నెల్లూరు, జులై 19, ప్రభాతవార్త –వైద్యం :** తిరుపతి పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును రేణిగుంట ఎయిర్‌ఫోర్టులో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఆత్మీయ స్వాగతం పలికారు.

## కార్యకర్తలకు అండగా నేనున్నా: కాకాని పూజిత



**తోటపల్లిగూడూరు, జులై 19, ప్రభాతవార్త :** సర్వేపల్లి నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా నేనున్నానని కార్యకర్తలకు చిన్న కష్టం వచ్చినా తాను ఆదుకునేందుకు ముందుంటానని సర్వేపల్లి మాజీ శాసనసభ్యులు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కూతురు కాకాణి పూజిత సర్వేపల్లి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు భరోసా కల్పించారు. మా తండ్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని కక్ష పూరిత రాజకీయాలలో భాగంగా కావాలని అక్రమ కేసులు బనాయించి ఆయనను జైల్లో పెట్టి రక రకాల కేసులతో వేధిస్తున్నారని అయినా రెట్టింపు ఉత్సాహంతో మరలా బయటకు వచ్చి ప్రజలకు అండగా ఉండి కార్యకర్తలను కాపాడుకుంటారని ఆమె కార్యకర్తలకు భరోసా కల్పించారు. కూటమి ప్రభుత్వం ఇక్కడే కాదు రాష్ట్రం మొత్తం అభివృద్ధి పక్కన పెట్టి కక్ష పూర్తి రాజకీయాలు చేస్తూ రాష్ట్రంలో అనేక మంది నాయకులు, కార్యకర్తలను జైలుకు పంపించి సునకానందం పొందుతున్నారని ఆమె అన్నారు. అయితే 2029 లో జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం తధ్యమని ఆంధ్రప్రదేశ్‌కు శాశ్వత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిలిచిపోతారని ఆమె జోస్యం చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం క్యూ ఆర్ కోడ్ విధానం తీసుకొచ్చిందని క్యూఆర్ కోడ్ అంటే కిక్ రెస్పాన్స్ కోడ్ ఆ కోడ్‌ను అందరూ డౌన్లోడ్ చేసుకొని మీకు కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పిన విధంగా అన్ని పథకాలు వస్తున్నాయా రాలేదని అందులో తెలుసుకోవచ్చని ప్రభుత్వం ఇచ్చిన మేనిఫెస్టో అంతా బూటకమని ఆమె విమర్శించారు. అనంతరం చిల్లకూరు సుధీర్ రెడ్డి మాట్లాడుతూ పీ-4 విధానాన్ని తీసుకొచ్చిందని, ఆ విధానంలో ఎవరికి ఎలాంటి మేలు జరుగుతుందో ఎవరికి అర్థం కాని పరిస్థితిగా ఉందని ఇలాంటి కొత్త కొత్త పేర్లతో ప్రజలను మోసం చేసే దాంట్లో కూటమి ప్రభుత్వం ముందుందని ఆయన విమర్శించారు. అలాగే కాకాణి గోవర్ధన్‌రెడ్డిని అక్రమంగా దొంగ కేసులు ఎన్ని బనాయినంచి ఆయనను జైల్లో పెట్టడం సమంజసం కాదని ఆయన బయట ఉంటే కార్యకర్తలు అందరూ ఆయన వెంట ఉంటారని భయంతో కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై అక్రమ కేసులు బనాయిస్తూ నిర్బంధిస్తున్నారని అయినా కాకాణి గోవర్ధన్‌రెడ్డి కార్యకర్తలకు ఎప్పటికి అండగా ఉంటూ ప్రస్తుతంజైల్లో ఉన్న కాకాణి గోవర్ధన్‌రెడ్డి కార్యకర్తల బాగోగులు చూసేందుకు తమ కుమార్తె పూజితను ప్రజల్లో ఉంచారని అది చాలా గర్వించదగ్గ విషయమని ఆయన తెలిపారు. ఏది ఏమైనా రాబోయే రోజుల్లో కాకాణి గోవర్ధన్‌రెడ్డి మునుపు ఎన్నడూ లేని విధంగా కార్యకర్తల కోసం రెట్టింపు ఉత్సాహంతో పని చేసే కార్యక్తలు ప్రజలు మన్ననలు అందుకునే రోజు దగ్గర్లోనే ఉందని ఆయన కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉప్పల శంకరయ్య గౌడ్ మాట్లాడుతూ ఈ రోజు కాకాణి గోవర్ధన్‌రెడ్డి కుమార్తె పూజితమ్మ కార్యకర్తల సమావేశం నిర్వహించి కార్యకర్తలకు నేనున్నానంటూ భరోసా కల్పించినందుకు ఆమెకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకట శేషమ్మ, ఎంపీపీ స్వర్ణలత మన్యం సుబ్రహ్మణ్యం గౌడ్, తలమంచి సురేంద్రబాబు, మన్యం చిరంజీవి గౌడ్, అడపాల అవినాష్‌రెడ్డి, గూడూరు విష్ణు మోహన్‌రెడ్డి, దువ్వూరు గంగాధర్‌రెడ్డి, కావల్‌రెడ్డి రంగారెడ్డి, మండలంలోని నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రతి పంచాయితీని ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి



**కలువాయి జులై 19 ప్రభాతవార్త :** మండలంలోని ప్రతి పంచాయితీని ప్లాస్టిక్ రహిత గ్రామాలు తీర్చిదిద్దాలని డిప్యూటి ఎంపి డిఒ రమేష్‌బాబు తెలిపారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలో మూడువ శనివారం జరిగే స్వర్ణాంధ్ర,స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా కలువాయిలోశనివారం విద్యార్థులు, గ్రామస్తుల చే పెద్దఎత్తున ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం బస్టాండ్ కూడలి నందు మానవ హారంగా ఏర్పాటు అయి ప్లాస్టిక్ వాడడం వల్ల వచ్చే అనర్థాలను ఈ సందర్భంగా నినాదాలతో వివరించారు. ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరు సహకరించాలని ఈ సందర్భంగా రమేష్‌బాబు కోరారు.ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి జి.శేషగిరి బాబు, మండల ప్రజా పరిషత్ సీనియర్ అసిస్టె ంట్ మలిశెట్టి రమేష్‌బాబు,బివిఎస్ఆర్ జడ్‌పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు అబ్బాస్ అలీ, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, ఎన్‌సిసి ఆఫీసర్ పెంచల పుల్లయ్య, ఏపిఒ సునీల్, మండల రిసోర్స్ కో ఆర్డినేటర్ పార్లపల్లి సునీల్, ఎంపిఒ జి.విన య్‌కుమార్,పాఠశాల విద్యార్థులు, పంచాయితీ సచివాలయాల సిబ్బం ది, పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలి: ఎంపిడీఓ శ్రీదేవి



**కావలిరూరల్, జులై 19 ప్రభాతవార్త :** ప్లాస్టిక్ లేని సమాజంకోసం ప్రతి ఒక్కరూ కృషి చేసి ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని కావలి మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి చేవూరు శ్రీదేవి తెలియచేశారు. కావలి మండల పరిషత్ కార్యాలయం నుండి ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ వరకు ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని శనివారం భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఎంపిడీఓ కార్యాలయం ఆవరణంలో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడీఓ శ్రీదేవి మాట్లాడారు. కావలి రూరల్ మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయితీలలో, మండల పరిషత్ కార్యాలయంలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెలా ఒక ప్రత్యేకమైన టీమ్‌తోటి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా ఈ నెల 3వ శనివారం జీవితంలో ప్లాస్టిక్‌ను నిషేధించే విధంగా చర్యలు చేపట్టాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని ఈ అవగాహన ర్యాలీని నిర్వహించడం జరిగిందన్నారు. కావలి మండల పరిధిలో ఉన్న షాపుల యజమానులకు ప్లాస్టిక్ వినియోగించరాదని తెలియచేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడీఓ, ఎపియం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## యూరియాను అధిక మోతాదును తగ్గించి పంటలను కాపాడుకోండి



**నెల్లూరు అగ్రికల్చర్, జులై 19, ప్రభాతవార్త :** పంటలపై అధిక మోతాదులో యూరియా వాడకం ద్వారా పైరుకు చీడపీడలు అధికమై నాణ్యమన దిగుబడులు రావని వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ పి.సత్యవాణి తెలిపారు. నెల్లూరు ఆకుతోట వద్ద ఉన్న ఎన్‌జీ రంగా వ్యవసాయ పరిశోధన స్థానంలో శనివారం నెలవారి సమీక్షలో భాగంగా జులై నెల శిక్షణ సందర్శన వర్క్ షాపు నిర్వహించారు. ఈ వర్క్ షాపులో సాగులో ఉన్న పంటల వివరాలు, వర్షాభావ పరిస్థితులు, పంటలను ఆశిస్తున్న తెగుళ్ల తదితర పరిస్థితులను ఏడీఏలు శాస్త్రవేత్తల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా పి.సత్యవాణి మాట్లాడుతూ జిల్లాలో సాగవుతున్న పంటలకు సరిపడా యూరియాను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఎకరం వరికి మూడు దఫాలు కలిపి రెండున్నర బస్తాలు అనగా 112 కేజీల యూరియా మాత్రమే వాడాలని ఈ విషయాన్ని సిబ్బంది ద్వారా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ వర్క్‌షాపులో పొలంబడి, ఈ క్రాప్ నమోదు, అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ వంటి పథకాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త మినీత, కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త శివలలిత, పొదలకూరు వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్త ప్రసన్న రాజేష్, పలువురు వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## హౌసింగ్ విభాగం నిర్మాణ పనులను వేగవంతం చేయండి : కమిషనర్ వై.ఓ నందన్



**నెల్లూరు కార్పొరేషన్, జులై 19 ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో హౌసింగ్ విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న గృహ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తయ్యేలా పర్యవేక్షించాలని అధికారులు, సచివాలయ కార్యదర్శులను కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశించారు. వారాంతపు సమీక్షలో భాగంగా ఇంజనీరింగ్, హౌసింగ్, టిడ్కో విభాగాలతో కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గృహ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని సూచించారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ. రామ్ మోహన్ రావు, ఈ.ఈ శేషగిరి రావు, నగరపాలక సంస్థ, హౌసింగ్ విభాగాల ఈ.ఈ లు, డి.ఈ.ఈ లు, ఏ.ఈ లు, వార్డు సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత బుచ్చి పట్టణంగా తీర్చిదిద్దుదాం : చైర్ పర్సన్ మోర్ల సుప్రజా మురళీ




**బుచ్చి జులై 19 ప్రభాతవార్త :** పచ్చదనం పెంచండి,పరిశుభ్రత పాటించండి,ప్లాస్టిక్ బాటిళ్ల కవర్లు, డ్రైనేజి వేయవద్దు బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పంచాయితీని ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దుదాం అని చైర్‌పర్సన్ సుప్రజా మురళీ పిలుపునిచ్చారు. స్వచంద్ర,స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా జరిగిన ర్యాలీలో ఆమె మాట్లాడుతు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ఆమె కోరారు. తద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చునని అన్నారు. చెత్తనే డ్రైనేజిలలో వేయడం వల్ల డ్రైనేజిలు బ్లాక్ అయిపోతాయని అన్నారు. చెత్తను రోడ్డుపైన వేయకుండా పంచాయితీ వాహనాలకు అందించాలని ఆమె కోరారు. అనంతరం కమీషనర్ బాలకృష్ణా మాట్లాడుతు బుచ్చిరెడ్డిపాళెంను ప్లాస్టికరహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరు సహకరించాలని అన్నారు.ప్రధానంగా ప్లాస్టిక్ కవర్లను ప్రజలందరు బాయ్‌కాట్ చేసి గుడ్డ సంచులు వంటి వాటిని ఉపయోగించుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ సుప్రజా మురళీ చెట్లను నాటారు. దోమల మందు పిచికారి చేశారు. ఈకార్యక్రమంలో కమీషనర్ బాలకృష్ణా, కౌన్సిలర్ బెళ్ళం మల్లారెడ్డి, కౌన్సిలర్ తాళ్ళ వైష్ణవి, రాచూరు సత్యం, పుట్టా లక్ష్మీకాంతమ్మ, కౌన్సిలర్ జూగుంట కళ్యాణ్, రాష్ట్ర చేనేత డైరెక్టర్ తాళ్ళ నరసింహస్వామి, ఏఇ పూజిత, వెంకటేష్, మెప్మా సిఈఒ నర్మద,మున్సిఫల్ సిబ్బంది పాల్గొన్నారు

## పరిసరాల పరిశుభ్రతకు కట్టుబడి ఉంటా

**- రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో ఉద్యోగులు, సభ్యులతో ఎంపీడీఓ ప్రతిజ్ఞ**



**నెల్లూరు అగ్రికల్చర్, జులై 19, ప్రభాత వార్త :** నెల్లూరు రూరల్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం అనంతరం శని వారం మండల పరిషత్ అధికారి వి.శైలేంద్ర కుమార్, స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ పై ప్రతిజ్ఞ చేయించారు. నేను నా పరిసరాల పరిశుభ్రతకు ప్రతి రోజు కొంత సమయం కేటాయిస్తానని, నా వంతు కృషిగా స్వచ్ఛత కార్యక్రమాలకు శ్రమదానం చేసి పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉంటానని, ఈ రోజు పరిశుభ్రత గురించి నేను చేసిన ఈ ముందడుగు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని శుభ్రపరచడంలో సహాయం చేస్తుందని నమ్ముతూ ఈ రోజు నుండి నా తోటి వారితో కూడా స్వచ్ఛత కొరకు ప్రయత్నం సాగిస్తూ ఉంటానని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బూడిద విజయ్ కుమార్, మండల పరిధిలోని సర్పంచ్‌లు, అన్ని శాఖల ఉద్యోగులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## యూరియా కొరత ఉంటే దాని స్థానంలో లిక్విడ్ వాడండి

**- వ్యవసాయాధికారి సూచన**



**నెల్లూరు అగ్రికల్చర్, జులై 19, ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్ మండల సర్వసభ్య సమావేశంలో వ్యవసాయ రంగంపై ప్రధానంగా చర్చించారు. సభ్యులు యూరియా కొరతను సభ దృష్టికి తీసుకురాగా, దీనిపై వ్యవసాయశాఖ ఏఈఓ మాట్లాడుతూ మండలంలో ఇప్పటి వరకు 1717 మెట్రిక్ టన్నుల యూరియాను సప్లై చేశామని, సముద్ర మార్గంలో త్వరలోనే జిల్లాకు మరింత యూరియా సప్లై జరుగుతుందని తెలియజేశారు. మండలానికి సరిపడా పచ్చిరొట్ట ఎరువుల కోసం విత్తనాలు అందజేస్తామని చెప్పారు. దీనిపై ఉప్పుటూరు సర్పంచ్ సుబ్బారెడ్డి స్పందిస్తూ మండలంలో యూరియా కొరత అధికంగా ఉందని, బ్లాక్ మార్కెట్లో యూరియాను బస్తా 400 రూపాయలకు రైతులకు అమ్ముతున్నారని, సభ దృష్టికి తీసుకురాగా దీనిపై వ్యవసాయశాఖ ఏఈఓ మాట్లాడుతూ యూరియా స్థానంలో లిక్విడ్ యూరియా వరిపై పిచికారి చేయవచ్చని ఆశించిన ఫలితాలు వస్తాయని చెప్పారు.

## మృతి చెందిన ఆశాల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించండి

**- దుగ్గిరాల అన్నపూర్ణమ్మ**



**నెల్లూరు, జులై 19, ప్రభాతవార్త - వైద్యం :** విధి నిర్వహణలో ఉండి, చనిపోయిన ఆశా వర్కర్ల కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ఆశా వర్కర్ల జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్గిరాల అన్నపూర్ణమ్మ డీఎంఅండ్‌హెచ్‌ఓ వి.సుజాతను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో దుగ్గిరాల అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ ఆశా వర్కర్లుగా ఉప్పుటూరు కమల కుమారి, మార్తాటి మహేశ్వరి, తిరువీధుల రమణమ్మ, దావులూరి లక్ష్మీ వీరు నలుగురు ఆశా వర్కర్లుగా అంకితభావంతో పని చేశారని వెల్లడించారు. కోవిడ్ సమయంలోనూ ప్రాణాలకు తెగించి పని చేసిన సందర్భాన్ని పరిగణలోకి తీసుకుని వీరి స్థానంలో వారి వారి కుటుంబాల్లోనే మరొకరికి ఉద్యోగం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మధుసూదన, వసుంధర తదితరులు పాల్గొన్నారు.

## మీటర్ రీడర్స్ చలో విజయవాడ జయప్రదం చేయండి



**బిట్రగుంట జులై 19 ప్రభాతవార్త:** మీటర్ రీడర్స్ సమస్యలపైన ఈ నెల 21 వ తేది న జరిగే చలో విజయవాడ కార్యక్రమం ను జయప్రదం చేయాలని మీటర్ రీడర్స్ జిల్లా సెక్రెటరీ బత్తల రవిచంద్ర విజ్ఞప్తి చేశారు. మండలం లోని ముంగమూరు కరెంట్ ఆఫీస్ వద్ద మీటర్ రీడర్స్ మీటింగ్ శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐటియూసి అనుబంధ విద్యుత్ సంస్థలోని సంఘాల ఆధ్వర్యంలో, మరియు మీటర్ రీడర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మీటర్ రీడర్స్ సమస్య లపైన ఈనెల 21న జరిగే చలో విజయవాడ కార్యక్రమం అందరం కలిసి జయప్రదం చేయాలని కోరారు. మీటర్ రీడర్స్ యూనియన్ గా ప్రధానంగా డిమాండ్స్ పై రామవరపాడు రింగ్ రోడ్ నుండి విద్యుత్ సౌధా ర్యాలీ జరుగుతుంది అని చెప్పారు. స్మార్ట్ మీటర్ల బిగింపు జరుగుతున్న నేపథ్యంలో మీటర్ రీడర్స్ అందర్నీ సంస్థలోనే ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలి. షిఫ్ట్ ఆపరేటర్స్, పోల్ టు పోల్, ఫీల్డ్ అసిస్టెంట్, బ్రేక్ డౌన్ గ్యాంగ్ సిబ్బంది, అటెండర్ ,వాచ్మెన్, డ్రైవర్, కంప్యూటర్ ఆపరేటర్ లాంటి పోస్టులలో మీటర్ రీడర్లు అందరిని నియమించాలి. మీటర్ రీడర్స్ అందరికీ ఈఎస్‌సిఆర్‌ఓడబ్ల్యూ య అకౌంట్ ద్వారా వేతనాలు చెల్లించాలని ప్రభుత్వం ను డిమాండ్ చేయడం జరుగుతోందనితెలిపారు. కావున ఈ కార్యక్రమం లో అందరు పలుపంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మీటర్ రీడర్స్ పెంచల ప్రసాద్, కిరణ్ కుమార్, దాసరి శివ, షిఫ్ట్ ఆపరేటర్ లోకేష్ పాల్గొన్నారు.

## విశ్వనాధరావుపేట లో సుపరిపాలనలో తొలి అడుగు



**బిట్రగుంట జులై 19 ప్రభాతవార్త:** బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీలో శని వారం కావలి ఎమ్మెల్యే దగు మాటి వెంకట కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు నాగేశ్వరరావు,ఎల్ సుదీర్ బాబులు 189వ పోలింగ్ బూత్ లో సుపరి పాలన లో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడాది కాలంలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ స్థాయి నేతలు పాల్గొన్నారు.

## పి4 ఎంపిక కోసం గ్రామసభ



**బిట్రగుంట జులై 19 ప్రభాతవార్త:** బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీ కార్యాలయ ఆవరణలో శనివారం పి4 లబ్ధిదారుల ఆమోదం కొరకు గ్రామసభ నిర్వహించారు. గ్రామసర్పంచ్ గందూరి మంజుల అధ్యక్షతన జరిగింది. పంచాయతీ పరిధిలో ఒకటవ సచివాలయం పరిధిలో 134,రెండవ సచివాలయం పరిధిలో 174 కుటుంబాలను గుర్తించినట్లు పంచాయతీ కార్యదర్శి జాలయ్య చెప్పారు. గ్రామసభ లో గుర్తించిన కుటుంబాల జాబితా చదివి వినిపించి దాతల సహకారాన్ని కోరానున్నట్లు పంచాయతీ కార్యదర్శి వెల్లడించారు. గ్రామసభ లో వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రాథమిక దశ నుంచి ప్లాస్టిక్ వాడకంపై అవగాహన



**కోవూరు జులై 19 ప్రభాతవార్త: :** ప్లాస్టిక్ వాడకంపై ప్రాథమిక దశ నుంచి విద్యార్థుల్లో అవగాహన కలగాలని కోవూరు సీఐ వి. సుధాకర్‌రెడ్డి అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా స్థానిక పోలీస్ సర్కిల్ కార్యాలయం నుంచి మహాత్మా గాంధీ విగ్రహం వరకు కోవూరు సీఐ వి. సుధాకర్‌రెడ్డి, ఎస్సై రంగనాథ్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వలన ఏ విధమైన అనర్థాలు వస్తాయో ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు వివరించారు. స్థానిక పోలీస్‌స్టేషన్ నుంచి బయలుదేరిన ఈ ర్యాలీ కోవూరు పురవీధుల్లో మహాత్మా గాంధీ విగ్రహం వద్దకు చేరి అక్కడ ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఖాదర్‌బాషా, ఏఎస్సై సత్యనారాయణ, హెడ్ కానిస్టేబుల్ సతీష్, పోలీసులు, వివిధ పాఠశాలల విద్యార్థులు ఉన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా వుంచేందుకు ప్రజలు సహకరించాలి



**రాపూరు,జూలై19ప్రభాతవార్త :** పరిసరాలను పరిశుభ్రంగా వుంచేందుకు ప్రజలు సహకారం అందించాలని రాపూరు యంపీడీఓ మారెళ్ళ భవానీ కోరారు. శనివారం స్వచ్ఛంద్రా.. స్వచ్ఛదివాస్ ర్యాలీని రాపూరులో వివిధ శాఖల అధికారుతో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం రాపూరు ఎస్ఐ వెంకట రాజేష్ తన సిబ్బందితో కలసి పోలీస్ స్టేషన్ పరిసరాలను శుభ్రపరిచి చెత్తను తగులబెట్టారు. యంపీడీఓ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని కోరారు. ప్లాస్టిక్ వినియోగంతో వాతావరణంలో కాలుష్యం ఏర్పడుతుందని దానిని నివారించాలని కోరారు. ఈ ర్యాలీలో తహశిల్దార్ లక్ష్మీ నరసింహం, వెలుగు ఏపియం చంద్రశేఖర్, పంచాయితీ కార్యదర్శి కవిత, మండల కార్యలయం సూపరిడెంట్ దశరథ రామి రెడ్డి, సర్పంచ్ భూపతి జయమ్మ, పలువురు వెలుగు సిబ్బంది,సచివాలయం సిబ్బంది, వార్డు సభ్యురాలు ఆరీఫా తదితరులున్నారు.

## సోమవారం నుంచి వాటర్ ప్లాంట్ వినియోగంలోకి తేవాలి



**కోవూరు జులై 19 ప్రభాతవార్త:** కోవూరు మండలం పాటూరు గ్రామంలో గత వారం రోజులుగా లక్షా 72 వేలు విద్యుత్ బిల్లు కట్టని కారణంగా గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో నడుస్తున్న వాటర్ ప్లాంట్‌ను మూసివేశారు. ఈ మేరకు శుక్రవారం పాటూరు టీడీపీ నాయకుడు ఆదాల శివారెడ్డి గ్రామస్తులతో కలిసి వాటర్ ప్లాంట్ మూసివేసిన విషయాన్ని ఎంపీడీవో దృష్టికి తీసుకువచ్చి వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు దీనికి విచారణ అధికారిగా ఈవోపీఆర్డీ శ్రీనివాసులును నియమించారు. ఈ మేరకు శనివారం ఆయన పాటూరు పంచాయతీ కార్యాలయానికి వెళ్లి వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శితో వాటర్ ప్లాంట్ విషయమై చర్చించారు. అనంతరం వాటర్ ప్లాంట్‌ను పరిశీలించి తేలికపాటి మరమ్మతులు ఏమైనా ఉంటే చేపట్టి సోమవారం నుంచి దీనిని వినియోగంలోకి తేవాలని సంబంధిత పంచాయతీ సిబ్బందికి సూచనలు జారీ చేశారు.

## తహసీల్దార్ కార్యాలయంలో క్లీన్ అండ్ గ్రీన్



**కోవూరు జులై 19 ప్రభాతవార్త :** కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో ఉన్న రికార్డు రూమ్‌ను శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య ఆధ్వర్యంలో వీఆర్‌ఏలు , వీఆర్వోలు , రెవెన్యూ కార్యాలయ ఉద్యోగులు కలిసి క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రికార్డు రూమ్‌లో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ మధుసూదన్‌రావు, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ సురేష్, సీనియర్ అసిస్టెంట్లు రమణయ్య, శ్రీనాథ్, సర్వేయర్ రమేష్ గౌడ్‌లు తదితరులు ఉన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కొరకు ప్లాస్టిక్ వినియోగాన్ని ఆపివేయాలి




**కోవూరు జులై 19 ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ వినియోగంపై కలిగే అనర్థంపై స్థానిక పడుగుపాడు పంచాయతీలో అవగాహన కల్పించి అనంతరం ర్యాలీగా ఇనమడుగు సెంటర్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వలన పర్యావరణ పూర్తిగా దెబ్బతినడమే కాకుండా ప్రజలకు అనేక ఆరోగ్య సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయన్నారు. వాతావరణం నుంచి సురక్షితమైన గాలి కావాలంటే చెట్లు పెంచడమే ఏకైక మార్గం అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రజలంతా చెత్తాచెదారాలను ఎక్కడంటే అక్కడ పడవేసి అపరిశుభ్రం చేయకుండా పంచాయతీ ఏర్పాటు చేసిన చెత్త కుండీలను ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీనారాయణ, పంచాయతీ కార్యదర్శి పద్మజారెడ్డి , రాజా, టీడీపీ సీనియర్ నాయకులు శ్రీనివాసులు నాయుడు, రమేష్ యాదవ్, శ్రీనివాసులు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ చైతన్య, గ్రామ సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

## బాలకృష్ణుని లీలలు భక్తులకు మహా ప్రసాదాలు



**కోవూరు జులై 19 ప్రభాతవార్త** కలియుగ దైవం శ్రీ మహా విష్ణువు దుష్ట శిక్షణ శిష్ట రక్షణ చేసేందుకు ప్రతి యుగంలో భూమిపై అవతరిస్తారని అవధాని కోట రాజశేఖర్ తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ సత్యానంద ఆశ్రమంలో భాగవతా సప్తాహంలో భాగంగా శనివారం శ్రీ కృష్ణుని లీలలపై భక్తులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులను కాపాడేందుకు ప్రతి యుగంలోనూ శ్రీ మహా విష్ణువు వివిధ అవతారాల్లో ప్రత్యక్షమై వారిని కాపాడుతున్నారన్నారు. విష్ణు భగవానుడుగా దేవకి వసుదేవలకు మధురలో జన్మించి పుట్టిన వెంటనే రేపల్లెకు చేరి యశోధ నందనల కుమారుడిగా పెరిగారన్నారు. ఆ సమయంలో చిన్ని కృష్ణుడు చేసిన లీలలు ఎంతో అద్భుతమైనవన్నారు. తనను చంపేందుకు వచ్చిన పోతనను చిన్ని కృష్ణుడు సంహరించారన్నారు. బిడ్డ చేసే అల్లరి భరించలేక యశోధమ్మ రోటికి కట్టివేస్తే రెండు మద్ది చెట్లను కూల్చి నలకుబేర మణిగ్రీవలకు శాపవిముక్తి కలిగించారన్నారు. మడుగులో ఉన్న కాలిఈడు అనే విషసర్పం తలపై చేరి తాండవం చేసి విష సర్పం యొక్క మదాన్ని అణచివేశారన్నారు. గోవర్ధన పర్వతాన్ని ఎత్తి గోవులను, గోపాలకులను రక్షించి ఇంద్రుని గర్వాన్ని అణచివేశారన్నారు. ఈ విధంగా బాలకృష్ణుడు తన లీలలతో అందరినీ అనుగ్రహించారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎల్లప్పుడూ లోకాన్ని రక్షించే భగవంతుని యెడలమానవుడు భక్తిని కలిగి ఉండాలని, దయాగుణంతో ఉండాలని ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీహరితీర్థస్వామి ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తమ తీర్థస్వామి, శ్రీ రామతీర్థ స్వామి, ఆశ్రమ కార్యదర్శి నాగేశ్వరరావు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డ్రైనేజి వాటర్ వేళ్ళేందుకు ఇంకుడు గుంటలు ఏర్పాటుకు శ్రీకారం



**బుచ్చి జులై 19 ప్రభాతవార్త :** మండలంలోని జొన్నవాడ గ్రామ పంచాయితీకి సంబందించి మురుగునీరు పెన్నానదిలో కలుస్తుండడంతో కొంతమంది గ్రీన్ ట్రిబనల్‌కి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ విషయమై కోవూరు శాసనస భ్య రాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి స్పంది ంచి మురుగునీరు నదిలోకి రాకుండా నదిలో ప్రత్యేకంగా ఇంకుడు గుంటలు తొవ్వి అందులోకి వెళ్ళే విధంగా చేయమని ఆదేశించినట్లు గ్రామ సర్పంచ్ కందికట్టు పెంచలయ్య తెలిపారు. ఈమేరకు శనివారం ఈకార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు. పంచాయితీ నుండి వచ్చే డ్రైనేజి వాటర్ మొత్తం ఇంకుడు గుంటలలోకి వెళ్ళే విధంగా చేసినట్లు సర్పంచ్ తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపినాయకులు ఉమయ్య, తదితరులు పాల్గోన్నారు.

## ఎమ్మెల్యే పై ఎంపీపీ అనుచిత వ్యాఖ్యలు మాట్లాడే అర్హత లేదు



**కొడవలూరు, జూలై 19, ప్రభాతవార్త :** మండలంలోని తపాతోపు గిరిజన కాలనీవాసులు శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ ఏఎస్ పేట మండలం ఎంపీపీ పద్మజా రెడ్డి సాటి మహిళను అని చూడకుండా అనుచిత వ్యాఖ్యలు చేయడం ఖండిస్తున్నాం, మీకు, మీ తల్లిదండ్రులు నేర్పిన సంస్కృతి ఇదేనా నెల్లూరు నగరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన మాటలకు మహిళలుగా సిగ్గుపడుతున్నాం, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యురాలు, కోవూరు ఎమ్మెల్యే పై మరోసారి అలాంటి వ్యాఖ్యలు చేస్తే ఊరుకోపోమని హెచ్చరించారు. నియోజకవర్గంలో ఎంతోమంది పేద ప్రజలకు, ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ, అభివృద్ధి పథకాలే కాక విపిఆర్ ఫౌండేషన్, కన్ సెక్షన్ ద్వారా ఎంతోమందికి సహాయం చేస్తున్నారని తెలిపారు. అనంతరం మండల ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు తువార ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కోవూరు శాసనసభ్యురాలుపై పద్మజా రెడ్డి, బట్టేపాటి నరేందర్ రెడ్డి మాట్లాడడం పద్ధతి కాదని ఒక మహిళగా మిమ్మల్ని గౌరవిస్తున్నాం ఇలాంటి వ్యాఖ్యలు చేయడం మంచిది కాదు మీ వెనక నడిపిస్తున్న వారు ఎవరో తెలుసు, కుటుంబ సభ్యుల అనుమతితో ఎమ్మెల్యే వివాహం చేసుకున్నాను అని చెప్పారు. ఇది దృష్టిలో పెట్టుకొని ఇష్టానుసారంగా మాట్లాడడం పద్ధతి కాదని పద్మజా రెడ్డిని హెచ్చరించారు. ఎమ్మెల్యే పై వైకాపా నేతలు వ్యాఖ్యాలను పరిజ్ఞానం తీసుకొని రూరల్ డిఎస్పి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మహిళలు కోరుతున్నారు.

## రైతులకు యూరియా అందుబాటులో ఉంది



**బుచ్చి జులై 19 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలో రైతులకు సరపడా యూరియా అందు బాటులో ఉందని అగ్రికల్చర్ ఏఇ ఎన్ . శ్రీహరి తెలిపారు.వవ్వేరు, రేబాల,దామరమడుగు సొసైటీలలో 1200 బస్తాల యూరియా అందు బాటులో ఉందని ఆయన తెలిపారు .మినగల్లు, రేబాల రైతు సేవా కేంద్రాలలో మరో ఎనిమిది వందల బస్తాల యూరియా అందుబా టులో ఉంది. ఇకి కాక ప్రైవేటు డీలర్ల వద్ద 500 బస్తాల యూరియా అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. బుచ్చిరెడ్డిపాళెం మండలంలో మొత్తం 2500 బస్తాల యూరియా అందుబాటు వుంది. బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని రైతులు ఆయా సొసైటీలు,రైతు సేవా కేంద్రాలను సంప్రదించి యూరియాను పొందవచ్చునని తెలియజేశారు.

## విశాఖలో జరిగే తలసేమియా రన్‌కు సంఘీభావంగా 2కె వాక్



**కావలిరూరల్, జులై 19 ప్రభాతవార్త :** విశాఖపట్నంలో తలసేమియా బాధితుల కోసం ఎన్‌టిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి నిర్వహిస్తున్న 10కె రన్‌కు సంఘీభావంగా కావలి పట్టణంలో వైద్యులు, రొటేరియన్లు, రెడ్‌క్రాస్ సభ్యులు 2కె సంఘీభావ నడక కార్యక్రమాన్ని శనివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి డేకేర్ సెంటర్ ఆధ్వర్యంలో బిపియస్ సెంటర్ నుండి ఆర్‌డిఓ కార్యాలయం వరకు నిర్వహించిన కార్యక్రమాన్ని కావలి డిఎస్పీ పి.శ్రీధర్ జెండాఊపి ప్రారంభించి మాట్లాడారు. పుట్టుకతో వచ్చే తలసేమియా సికిల్‌సెల్ అనీమియా వ్యాధులు ఉన్న చిన్నారులకోసం విద్య, వైద్యేతర సామాజిక సంస్థలు మేమున్నామని ముందుకు రావడం అభినందనీయమని తెలియచేశారు. ఈ ర్యాలీలో ఐ లవ్ కావలి ఐకాన్ సెంటర్ వద్ద మానవహారం ఏర్పాటుచేసి తలసేమియా వ్యాధులపై అవగాహన కల్పించారు. అనంతరం కావలి రెడ్‌క్రాస్ ఛైర్మన్ డి.రవిప్రకాష్ మాట్లాడారు. ముఖ్యమంత్రి సతీమణి నారా భువనేశ్వరి ఎన్‌టిఆర్ ట్రస్ట్‌ద్వారా కొన్ని సంవత్సరాల నుండి తలసేమియా చిన్నారుల ప్రాణాలు కాపాడడం కోసం పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలియచేశారు. అందులో భాగంగా శనివారం విశాఖపట్నంలో 10కె రన్, సంగీత విభావరి నిర్వహిస్తున్నారని వారి కార్యక్రమాలకు సంఘీభావంగా నిర్వహించిన 2కె వాక్‌కు అనూహ్యమైన స్పందన వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఎ కావలిశాఖ అధ్యక్ష ప్రధానకార్యదర్శులు డాక్టర్ కె.సుబ్బారావు, డాక్టర్ గోపి, రోటరీక్లబ్ అధ్యక్షులు ఎ.రమేష్‌రెడ్డి, రెడ్‌క్రాస్ బ్లడ్‌సెంటర్ కన్వీనర్ డాక్టర్ టి.రమ్య, తలసేమియా డేకేర్ సెంటర్ కన్వీనర్ డాక్టర్ పి.శ్రీధర్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీరామమనోహర్‌బాబు, శ్రీలక్ష్మి ఇన్స్‌ట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కరస్పాండెంట్ డాక్టర్ కె.మాధవరెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరక్టర్ తటవర్తి వాసు, మాజీ కౌన్సిలర్ సురే మదన్‌మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాల రవిని పరామర్శించిన చేజర్ల



**కోవూరు జులై 19 ప్రభాతవార్త** కోవూరుకు చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు బాల రవి ఇటీవల అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ మేరకు శనివారం టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి బాల రవి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టీడీపీ నాయకులు పంతంగి రామారావు, ఇంటూరి విజయ్, మురళీకృష్ణారెడ్డి, ఎం. వెంకటేశ్వర్లు, గోపాల్, తదితరులు ఉన్నారు.

## దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ



**నెల్లూరు,జులై19 ప్రభాతవార్త విద్య :** మదీనా వాచ్‌గ్రూప్స్ సంస్థ 60వ వార్షికోత్సవం పూర్తిచేసుకన్న సందర్భంగా శనివారం నగరంలోని స్థానిక గాంధీబొమ్మ సెంటర్‌లో కృత్రిమ అవ యాల పురరావాస కేంద్రం, ఆర్టిఫిషియల్ లింబ్స్ మ్యానుఫ్యాక్చరింగ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా ల సంయుక్త సహకారంతో దివ్యాంగులకు ఉపకరణాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా మాదీనా వాచ్స్ ఏజీస్సీ అధినేత, అంతర్జాతీయ మానవహక్కుల పరిరక్షణ కమిషన్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ డాక్టర్ షేక్.ఇంతియాజ్ పాల్గొని దివ్యాంగులకు బ్యాటరీ ట్రైసైకిళ్లు, వీల్‌చైర్లు, హియరింగ్ పరికరాలు, టాయిలెట్ సీట్లును పంపిణీచేశారు.ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతు తమ సంస్థ తరపున గత 60 సంవత్సరాలుగా మచ్చలేని వ్యాపారాన్ని నిర్వహించటం తోపాటూ సమాజసేవా కార్యక్రమాలను కూడా అనేకం చేయటం జరిగిందన్నారు. ప్రస్తుతం తమ సంస్థ 60 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా పేదలకు , దివ్యాంగులకు సేవ చెయ్యాలని ఉపకరణాలను పంపిణీచేశామన్నారు.ఈ కార్యక్రమం విజయవంతం చేసేందుకు కృషిచేసిన అందరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంతియాజ్ కుమారులు షేక్.షోయబ్,షేక్.ఉస్మాన్ సమీ ,మదీనా సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పక్కాగృహ నిర్మాణాలను పూర్తిచేయండి

**- ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్**



**అనంతసాగరం, జులై19,ప్రభాతవార్త:** అనంతసాగరం మండలంలో పక్కాగృహ నిర్మాణాలను పూర్తిచేసు కోవాలని మండల అభివృద్ధి అధికారి పి.ఐజాక్‌ప్రవీణ్ తెలిపారు. శనివారం కొత్తపల్లి , వడ్డిపాళెంలో నిర్మిస్తున్న గృహనిర్మాణ పథకంలో భాగంగా చేపడుతు న్న పక్కా గృహ నిర్మాణాలను ఎస్‌టి, ఎస్టీ కుటుంబాలు నిర్మాణాలను పూర్తిచేయడానికి ప్రభుత్వం ఎస్టీ లబ్ధిదారులకు 70వేలు, ఎస్సీ లబ్ధిదారులకు 50వేల రూపాయలు అదనపు సహాయాన్ని అందజేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఇళ్ళ నిర్మాణా లను పూర్తి చేయాలన్నారు. పొదుపు గ్రూపులో ఉన్న సభ్యులకు ఆయా గ్రూపుల నుండి 35వేల రూపా యలు రుణసదుపాయం కల్పించాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఆదేశం ఉన్నందున వాటిని కూడా మంజూరు చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ అవకాశాలను ఉపయోగించుకొని ప్రస్తుతం ఎస్సీ,ఎస్టీ లబ్ధిదా రులు 12గృహాల నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నందున వాటిని పూర్తిచేసుకోవాల్సిందిగా ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్ తెలిపారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ , హౌసింగ్ వర్క్ ఇన్స్‌పెక్టర్‌లు పాల్గొన్నారు.

## కావలి హౌసింగ్ గోడౌన్‌లో సిమెంటు, స్టీల్ మాయంపై పోలీసులకు ఫిర్యాదు చేయాలి



**కావలిరూరల్, జులై19 ప్రభాతవార్త :** కావలి హౌసింగ్ గోడౌన్‌లో సిమెంటు, స్టీల్ మాయంపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని కావలి ఆర్డీఓ వంశీకృష్ణకు బిజెపి నేత మిడతల రమేష్ శనివారం విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మిడతల రమేష్ మాట్లాడారు. అవినీతి పరులను నీతివంతులుగా మార్చే పైలెట్ ప్రాజెక్టును హౌసింగ్ అధికారులు కావలి నుండి ప్రారంభించారని ఆర్డీఓకు వివరించడం జరిగిందన్నారు. ఆరువేల బస్తాల సిమెంటు, 24 టన్నుల స్టీలు కావలి గోడౌన్‌లో మాయమైందని హౌసింగ్ అధికారులు ధృవీకరించడం జరిగిందన్నారు. గోడౌన్‌లో లేని సిమెంట్‌ను లబ్ధిదారులకు ఇస్తున్నట్లు 3400 బస్తాల సిమెంటుకు అధికారులు ఆమోదం తెలిపారన్నారు. కావలిలో నిర్మాణాలు పూర్తి అయిన స్లాబ్‌లెవల్ వరకు పూర్తి అయిన గృహాలకు సిమెంటు అవసరమని ఆ లబ్ధిదారుల పేరుతో సిమెంటును ఆన్‌లైన్‌లో అప్రూవ్ చేశారన్నారు. ఆ ఆధారాలను ఆర్డీఓకు సమర్పించడం జరిగిందన్నారు. ఈ ఆన్‌లైన్ గ్లాంబింగ్ వలన అధికారులలో అవినీతిలేదని, అందరూ నీతిపరులని ఆన్‌లైన్‌లో కనపడుతుందన్నారు. ఇప్పటికే అసంపూర్ణ గృహాలు, తలుపులు, ద్వారబంద్రాలు, కిటికీలు మరియు లెట్రిన్ సౌకర్యం లేకుండా ఫైనల్ బిల్లులు చేయడంతో బిసి, ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. బిసి, ఎస్సీలకు 50వేల రూపాయలు, ఎస్టీ లబ్ధిదారులకు 75వేల రూపాయలు అదనపు ఆర్థిక సహాయాన్ని కూటమి ప్రభుత్వం ఇస్తుందన్నారు. అధికారుల అవినీతి మూలంగా బిసి, ఎస్సీ, ఎస్టీ అసంపూర్ణ గృహాల లబ్ధిదారులు ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని కోల్పోయారన్నారు. లబ్ధిదారులు కోరని, సమ్మతించని ద్వారబంద్రాలు, ఇతర మెటీరియల్ గోడౌన్‌లోనే మిగిలి ఉన్నాయన్నారు. లబ్ధిదారుల నుండి ఈ మెటీరియల్స్‌కు అయ్యే ఖర్చును హౌసింగ్‌శాఖ వసూలు చేసుకుందన్నారు. నివాసయోగ్యం కాని గృహాలు నిర్మింపబడ్డాయన్నారు. పేదలందరికి ఇళ్లు, ప్రధాని మోడీ సంకల్పాన్ని దెబ్బతీస్తున్నారన్నారు. కేంద్రనిధులు ఇష్టం వచ్చినట్లు దుర్వినియోగం చేస్తున్నారన్నారు. ఈ అంశంపై పోలీసుకేసు నమోదుచేసి విచారణ చేపట్టాలని రెవిన్యూ మేజిస్ట్రేట్‌కు విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టెలికాం అడ్వైజరి కమిటి సభ్యులు కుట్టుబోయిన బ్రహ్మానందం, పట్టణ అధ్యక్షులు మందా కిరణ్‌కుమార్, ఎస్సీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుసు వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధానకార్యదర్శి కూరాకుల సవీంద్ర, వల్లపు తిరుపతయ్య, దేవండ్ల రాకేష్, మేదరమెట్ల మణిదీప్, నెల్లూరు సుభాష్, ఫైడిమని ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జొన్నవాడ,పెనుబల్లిలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛదివస్





**బుచ్చి జులై 19 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని జొ న్నవాడ,పెనుబల్లి పంచాయితీలలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పెనుబల్లి గ్రామంలో విద్యార్థులు మానవహారం ఏర్పాటు చేశారు. జొన్నవాడలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ ఈశ్వరీ, జొన్నవాడ సెక్రటరీ కావేరి ,పెనుబల్లి సర్పంచ్ ఓడా పెంచల య్య,జొన్నవాడ సర్పంచ్ కందికట్టు పెంచలయ్య పాల్గొన్నారు. ప్రజలను ప్లాస్టిక్ వాడకూడదని తద్వారా పర్యావరణానికి ముప్పు కలుగుతుందని వారు అవగాహన కల్పించారు. అలాగే ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## 22నుంచి రెవెన్యూ సదస్సులు

**- నెల్లూరు మండల తహశీల్దార్ కృష్ణ ప్రసాద్ వెల్లడి**



**నెల్లూరు అగ్రికల్చర్, జులై 19, ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ మండల రిషత్ కార్యాలయంలో శనివారం జరిగిన సర్వసభ్య సమావేశంలో నెల్లూరు రూరల్ మండల తహశీల్దార్ కృష్ణ ప్రసాద్ మాట్లాడారు. మండలంలో ఈనెల 22 నుంచి భూ సమస్యలకు పరిష్కార మార్గం చూపే రెవెన్యూ సదస్సులను 18 గ్రామ పంచాయతీల పరిధిలో నిర్వహిస్తున్నామని, ఏవైనా భూ సమస్యలు ఉం టే పరిష్కరించుకోవాలని తెలిపారు. కోర్టు పరిధిలో లేని భూ సమస్యలు, భూముల విస్తీర్ణం, పేర్లలో పొరపాట్లు, సరిహద్దుల సమస్యలు పరిష్కరించు కోవాలని సూచించారు. ఈనెల 22 నుంచి ప్రారంభమయ్యే రెవెన్యూ సదస్సులు ఉదయం 10గంటల నుంచి 12 గంటల వరకు ఒక పంచాయతీ, మధ్యాహ్నం 2గంటల నుంచి 4 గంటల వరకు మరో పంచాయతీలో భూ సమస్యలను పరిష్కరిస్తామన్నారు. 22వ తేదీ గొల్ల కందుకూరు- సజ్జాపురం, 23వ తేదీ కొత్త వెల్లం టి- పాత వెల్లంటి, 24వ తేదీ కందమూరు- ఉప్పుటూరు, 25వ తేదీ సౌత్ మోపూరు- మొగళ్లపాలెం, 26వ తేదీ ములుమూడి- కొమ్మరపూడి, 29వ తేదీ దేవరపాలెం- కొండ్లపూడి, 30వ తేదీ అమంచర్ల- దొంతాలి, 31వ తేదీ కల్లూరుపల్లి బిట్ 1- కల్లూరుపల్లి బిట్2 లోని మాదరాజు గూడూరు, ఆగష్టు 1వ తేదీ పెనుబర్తి- కలివెలపాలెం, 2వ తేదీ పొట్టేపాలెం గ్రామ పంచాయతీలలో జరిగే రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రశాంతంగా నెల్లూరు రూరల్ మండలం సర్వసభ్య సమావేశం

**- రోడ్లు, భవనాలు, అటవీశాఖ అధికారులు సభకు డుమ్మా**

**- ఆ శాఖలపై ఎంపీపీ, ఎంపీడీఓ అసంతృప్తి**




**నెల్లూరు అగ్రికల్చర్, జులై 19, ప్రభాతవార్త** నెల్లూరులోని రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ప్రశాంతంగా సాగింది. సమావేశానికి అన్ని శాఖల అధికారులు విచ్చేసి తమ తమ పరిధిలో ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై తమ నివేదికలను సమావేశంలో సభ్యులకు వివరించారు. అజెండాలో పొం దుపరిచిన అంశాల వారీగా చర్చించారు. మొదటిగా గృహ నిర్మాణ శాఖ మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణాలపై చర్చ జరిగింది. దీనికి సంబంధించి ఇప్పటి వరకు రూరల్ మండలంలో 1134 గృహాలు మంజూరు కాగా అందులో 1461 గృహాలకు స్థలాలు ఉండడంతో అందుకోసం నిర్మిస్తున్న ఇళ్ళు వివిధ దశల్లో ఉన్నాయని, ఆ శాఖ డీఈ సభ్యులకు తెలియజేశారు. ఇంకా ఇళ్ళు కావాల్సిన లబ్దిదారులు పొజిషన్ సర్టిఫికేట్లు తెచ్చు కుంటే మంజూరు చేస్తామని వివరించారు. గత ప్రభుత్వంలో కాంట్రాక్టర్లు పూర్తి చేసిన ఇళ్ల నిధులు, లబ్ది దారుల ఖాతాల్లో జమ అయ్యాయని, ఇళ్లు పూర్తయినా, ఆ నిధులను లబ్దిదారులు కాంట్రాక్టర్లకు చెల్లించకుండా ఇబ్బందులు పెడుతున్నారని గృహ నిర్మాణ శాఖ అధికారి సభ దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన ఎంపీపీ బూడిద విజయ్‌కుమార్ లబ్దిదారుల ఖాతాల్లో జమైన నగదును, కాంట్రాక్టర్లకు చెల్లించి, గృహ నిర్మాణ రంగాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత లబ్దిదారులపై ఉందని తెలియజేశారు. అనంతరం జరిగిన చర్చల్లో జల్ జీవన్ మిషన్ ద్వారా మంజూరు అయిన 58 మంచినీటి, సాగునీటి అవసరాల కోసం జరుగుతున్న పనులు, వివిధ దశల్లో ఉన్నాయని అధికారులు సభ దృష్టికి తెచ్చారు. అనంతరం విద్యుత్ శాఖ అధికారులు తమ నివేదికను సభ్యుల దృష్టికి తెచ్చారు. రూరల్ మండలంలోని 18 పంచాయతీలలో నిర్విరామంగా విద్యుత్‌ను అందించే త్రీఫేజ్ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని సభ దృష్టికి తెచ్చా రు. వ్యవసాయ రంగానికి 9 గంటల పాటు నిరంతరంగా విద్యుత్‌ను అందించి రైతులకు ఇబ్బంది లేకుండా పని చేస్తున్నామని చెప్పారు. అనంతరం విద్యా, వైద్యం, పంచాయతీ రాజ్, ఉద్యానశాఖ, వ్యవసాయ, నీటిపారుదల, ఐసీడీఎస్, వెలుగు శాఖలపై చర్చ జరిగింది. అన్ని శాఖల అధికారులు తమ నివేదికలను సభ దృష్టికి తెచ్చి జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై సభ్యులకు తెలియజేయగా, రోడ్లు, భవనాల శాఖ, అటవీశాఖ అధికారులు సభకు దుమ్మా కొట్టారు. దీనిపై ఎంపీపీ విజయ్ కుమార్, ఎంపీడీఓ శైలేంద్ర కుమార్ అసంతృప్తి వ్యక్తం చేశారు. తదుపరి సమావేశానికైనా పూర్తి స్థాయిలో అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని ఈ సందర్భంగా వారు కోరారు. అనంతరం ఎంపీపీ బూడిద విజయ్ కుమార్ సభను ఉద్దేశించి మాట్లాడారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రజల్లో ఉంటూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నారని అందుకోసం ఆయన రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉత్తమ అవార్డు పొందారని, ఆ స్ఫూర్తితో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యదర్శులు అన్ని శాఖల అధికారులు రూరల్ మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపించాలని సభ్యులకు తెలియజేశారు. అనంతరం ఎంపీడీఓ వి.శైలేంద్ర కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశించిన విధంగా స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచి, అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపించాలని సభ్యులకు సూచించారు.

## ప్లాస్టిక్ భూతాన్ని తరిమేద్దాం.. స్వచ్ఛాంధ్రకు కట్టుబడి ఉందాం

**నెల్లూరు, జులై 19, ప్రభాతవార్త -వైద్యం** జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి వారి కార్యాలయం నందు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల 3వ శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర లో భగంగా శనివారం డీఎంఅండ్‌హెచ్‌ఓ కా ర్యాలయంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖా ధికారి డాక్టర్ వి.సుజాత ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ వ్యర్థాల నివారణ కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా తొలుత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసి తదుపరి కార్యాలయం ఆవరణలో ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగించి, చెట్లకు పాదులు చేసి నీరు పట్టడమైంది. డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ వి.సుజాత మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాలు భూమిలో కలిసిపోయి నేల సారాన్ని తగ్గిస్తాయని, ఇది పంటల ఉత్పత్తిని ప్రభావితం చేస్తుందని, ప్లాస్టిక్ వ్యర్థాలను కాల్చడం వల్ల హానికరమైన వాయువులు విడుదలవుతాయని, ఇవి వా తావరణాన్ని కలుషితం చేస్తాయని, ప్లాస్టిక్ వ్యర్థాలు ఆహారంలో కలిసిపోవడం వల్ల విషపూరితమైన రసా యనాలు మనుషులకు చేరి ఆరోగ్య సమస్యలను కలిగిస్తాయని, వీటిపై వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ప్రజలకు విస్తృత అవగాహన కల్పించి ప్లాస్టిక్ వ్యర్థ రహిత ఆంధ్రప్రదేశ్‌గా మార్చేందుకు ప్రజలను భాగస్వాములుగా చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎల్ ఏటీఓ డాక్టర్ షేక్ ఖాదర్ వలి, డీపీఎంఓ డాక్టర్ రమేష్, డీఎంఓ హుస్సేనమ్మ, డెమో కే.కనకరత్నం, న్యూక్లియెస్ వైద్యాధికారి డాక్టర్ సురేంద్ర, డీఎస్‌ఓ డాక్టర్ భాస్కర్, డాక్టర్ బ్రహ్మేశ్వర్ నాయుడు, ఏవో నిశాంత్‌రెడ్డి, హెచ్‌ఈఈఓ నరసింహారావు, డిప్యూటీ హెచ్‌ఈఓ ఏ.వెంకటేశు, ఏఎంఓ వి.నాగార్జున, ఆఫీసు సూపరింటెండెంట్లు వెంకటేశ్వరరావు, విజయకుమారి, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌తో ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి భేటీ



**నెల్లూరు కలెక్టరేట్, జూలై 19, ప్రభాతవార్త** శనివారం కలెక్టర్ కార్యాల యంలో ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి జిల్లా కలెక్టర్‌తో భేటీ అయ్యారు. ఈ భేటిలో విద్య, వైద్యంతో పాటు జాఫర్ సాహెబ్ కెనాల్ వద్ద ఫుడ్ కోర్ట్స్‌పై ఎన్జిటి ఇచ్చిన నివేదికను జిల్లా కలెక్టర్ సమర్పించారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నివేదిక ప్రకారమే కలెక్టర్ తుది నిర్ణయం తీసుకుంటానని కలెక్టర్ హామీ ఇచ్చారని చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. 200 ఫుడ్ కోర్ట్స్ ఒకే దగ్గర పెడితే ప్రజలకు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని జాఫర్ సాహెబ్ కెనాల్ మొత్తం వ్యర్థాలతో కూడుకు పోతుందని దానివల్ల అక్కడ ఉన్న ప్రజలు అనారోగ్యం పాలవుతారని ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మీడియా సమావేశంలో తెలిపారు. చంద్రశేఖర్ రెడ్డి వెంట వైఎస్ఆర్సిపి కార్పొరేటర్ నాగార్జున వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## కమిషనర్ స్వీపింగ్ మిషన్లపనితీరుపై పరిశీలన



**నెల్లూరు కార్పొరేషన్, జులై 19 ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై. ఓ నందన్ శనివారం స్వీపింగ్ మిషన్ల యొక్క పనితీరును పరిశీలించారు. శనివారం నగరంలోని సంతపేట, రైల్వే ఫీడర్స్ రోడ్డు పరిసర ప్రాంతాల్లో స్వీపింగ్ మిషన్ల టి.పి.ఎస్ కంపెనీ ప్రతినిధులుతో కలిసి చిన్న , పెద్ద స్వీపింగ్ మిషన్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఈ , రామ్మోహన్ రావు ,ఈ. ఈ. రహంతు జాని, డి. ఈ రఘురాం, శానిటేషన్ సిబ్బంది, వార్డు అమ్యూనిటీస్ సెక్రటరీలు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇబ్బంది లేకుండా భూసేకరణ నిర్వహిస్తాం

**..అభివృద్ధి పనులకు సహకరిస్తామనడం ఆదర్శనీయం**



**రాపూరు, జులై19ప్రభాతవార్త** ప్రజలకు ఇబ్బంది లేకుండా కండలేరుడ్యాం నుండి శ్రీసిటికి నీటి సరఫరాకు సంబందించిన భూసేకరణ ప్రక్రియను నిర్వహిస్తామని నెల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారి నాగ సంతోష్ అనూషా తెలిపారు. శనివారం రాపూరు మండల సమావేశ మందిరంలో ఈ పైపులైనుకు సంబందించి భూసేకరణలో ప్రజల సమస్యలు తెలుసుకోవడంతో పాటు రికార్డులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె రైతుల నుండి వారి అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా గిలకపాడు,వీరాయపాళెంకు చెందిన రైతులు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి పనులకు తాము పూర్తిగా సహకరిస్తామని ఎంతో వేగంగా వచ్చే నీరు వచ్చే పైపులైనుకు సంబందించి అలైన్‌మెంట్ గ్రామంలోని నివాసాల మద్యలోనుండి కాక రోడ్డుకు మరోవైపు నిర్వహించడం ద్వారా తమకు ఎటువంటి ఇబ్బంది వుండదన్నారు. అలా కాకుండా తమ నివాసాల మద్యలో వేయడం ద్వారా భవిష్యత్తులో ఎప్పుడైనా ప్రమాదం సంబవిస్తే ప్రజల ప్రాణాలకు ముప్పు వుందని, పైపు లైను ఏర్పాటుకు ప్రత్యామ్నాయ మార్గం వుండగా కేవలం పైపు లైను కాంట్రాక్టర్ లబ్ధీ కోసం ప్రజలు ప్రాణాలను పణంగా పెట్టడం సరికాదన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి తమ విన్నపాన్ని పరిగణలోకి తీసుకోని సమస్యలను జిల్లా కలెక్టర్,పరిశ్రమల శాఖ దృష్టికి తీసుకువెల్లి పైపు లైను ఏర్పాటుకు ప్రత్యామ్నాయాన్ని చూడాలని కోరారు.అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూ పైపు లైను నిర్మాణంలో గిలకపాడులో 13 మంది, వీరాయపాళెంలో 2 భూమి కోల్పోతున్నట్లు చెప్పారు. ఇందుకు సంబందించిన రికార్డులు పరిశీలించి రైతులతో మాట్లాడేందుకు ఇక్కడకు రావడం జరిగిందన్నారు. ఇక్కడకు వచ్చిన తరువాత ఈ ప్రాంత రైతులు స్వచ్ఛందంగా తాము అభివృద్ధికి సహకరిస్తామని చెప్పడం జరిగిందన్నారు. అయితే పైపు లైను నివాస గృహాల మద్య కాకుండా రోడ్డుకు మరోవైపు తీసుకోవడం ద్వారా ప్రజలకు ఇబ్బందులు లేకుండా వుంటాయని తెలిపారని చెప్పారు. ఈ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెల్లి వారికి న్యాయం చేయడం జరుగుతుందన్నారు. రాపూరులో 145 సెక్షన్ విదించిన భూములను పరిశీలించి పట్టాలు వున్న వారికి ఈ భూమిని చూపించడం జరుగుతుందన్నారు. రెగడపల్లి ముంపు వాసులకు రిహాబిలేషన్ కు సంబందించిన పునరావస కేంద్రం ఏర్పాటుకు సంబందించి త్వరలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అనంతరం ఆమె రెవెన్యూ రికార్డుల రూంను, నూతన రెవెన్యూ కార్యలయాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాపూరు తహశీల్దార్ లక్ష్మీ కాంతం, ఆర్ఐ రవితేజ, మండల సర్వేయర్ శ్రీనివాసులు, భూసేకరణ అధికారులు విశ్రాంత తహశీల్దార్ రవింద్రనాద్, ఫారుఖ్,ఎపిఐసి ప్రతినిధి పూర్ణచంద్,గ్రామ రెవెన్యూ అధికారి రామయ్య, గిలకపాడు సర్పంచ్ కేతా అమర్‌నాద్ రెడ్డి, వీరాయపాళెం, గిలకపాడు ప్రజలు వున్నారు.

## అభివృద్ధికి సహకరిస్తాం..పైపులైను అలైన్‌మెంట్ మార్చండి

**..ఆర్డీఓతో గిలకపాడు గ్రామస్తులు**



**రాపూరు, జులై19ప్రభాతవార్త** ప్రభుత్వం చెపట్టే అభివృద్ది పనులకు తాము సహక రిస్తామని, ఐతే గ్రామస్తులకు ఇబ్బందిగా వున్న పైపు లైను అలైన్‌మెంట్ మార్చాలని గిలకపా డు గ్రామస్తులు నెల్లూరు ఆర్డీఓ నాగ సంతోష అనూషాను కోరారు.శనివారం రాపూరు మండ లంలోని గిలకపాడు,వీరాయపాళెం గ్రామాల గుండా వెలుతున్న పైపులైనుకు భూసేకరణకు రైతులతో మాట్లాడేందుకు ఆర్డీఓ రాపూరులో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి వచ్చిన రైతులు మాట్లాడుతూ పైపులైను ఖాళీగా వున్న స్థలంలో కా కుండా నివాస గృహాల మద్య వేస్తున్నారని దీని వల్ల భవిష్యత్తులో తమ ప్రాణాలకు ముప్పు వుందని, పైపు లైను నిర్మాణాన్ని రోడ్డుకు మరోవైపు చేయడం ద్వారా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది వుండదని ఆ దిశగా చర్యలు తీసుకోవాలని వారు ఆర్డీఓను కోరారు. గిలకపాడు గ్రామ సర్పంచ్ కేతా అమర్‌నాద్ రెడ్డి, గ్రామస్తులు, కేతా శ్రీనివాసుల రెడ్డి, మన్నెం మహేష్, కేతా చిన వెంకు రెడ్డి, తదితరులున్నారు.

## కిడ్నాప్ కలకలం

**ఇందుకూరుపేట, జులై 19, ప్రభాతవార్త** ఇందుకూరుపేట మండలంలోని గంగపట్నం పంచాయతీ శ్రీనివాసపురం గిరిజన కాలనీలో శనివారం రోడ్డు పక్కన ఆటలాడుతున్న ముగ్గురు చిన్నారులను గుర్తు తెలియని దుండగులు రెండు బైకులు ఒక కారులో వచ్చి కిడ్నాప్ చేయడానికి ప్రయత్నించగా చిన్నారులు కేకలు వేయడంతో చిన్నారుల తల్లిదండ్రులు రావడంతో దుండగులు పరారయ్యారు. విషయం తెలుసుకున్న ఎస్సై నాగార్జునరెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని సీసీ పుటేజీ పరిశీలించి దుండగుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## సోమిరెడ్డి దత్తతకు పేద చిన్నారులు



**నెల్లూరు, జులై 19, ప్రభాతవార్త-వైద్యం** పీ4లో భాగంగా దత్తత తీసుకుని అవసరమైన సామాగ్రి సమకూర్చిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి. నెల్లూరులోని వేదాయపాలెం కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో చిన్నారులు వర్షిత, యోగేంద్రకు దుస్తులు, పరుపు, దిండ్లు, దుప్పట్లు, చెప్పులు, ట్రంకుపెట్టె, పుస్తకాలు తదితర విద్యా సామాగ్రిని సోమిరెడ్డి అందించారు. ఉన్నత చదువుల వరకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. భాగా చదువుకుని జీవితంలో ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు విజన్‌తో చేపట్టిన పీ-4 కార్యక్రమంలో భాగంగా ఇద్దరు చిన్నారులను దత్తత తీసుకున్నాను. ముత్తుకూరుకు చెందిన మల్లిక వర్షిత(7వ తరగతి), మనుబోలు మండలం వీరంపల్లికి చెందిన చింతగుంట యోగేంద్ర(8వ తరగతి) ఇద్దరు నిరుపేద కుటుంబాలకు చెందిన వారు. గిరిజన బాలిక వర్షిత కాలి వేళ్లు నలిగిపోయి ఉండగా, టపాసులు కాలుస్తూ ఎస్సీ బాలుడు యోగేంద్ర చేతి వేళ్లు కోల్పోయాడు. ఈ ఇద్దరు చిన్నారులను దత్తత తీసుకుని గురుకుల పాఠశాలల్లో చేర్పించేందుకు చర్యలు చేపట్టాను. అందులో భాగంగా వారికి అవసరమైన సామాగ్రి అందజేశారన్నారు. ఇద్దరు చిన్నారులు భాగా చదువుకుని జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుకుంటున్నానన్నారు. గతంలో చంద్రబాబునాయుడు మొదటి సారి ముఖ్యమంత్రిగా వ్యవహరించిన సమయంలో జన్మభూమి కార్యక్రమం చేపట్టారు. జన్మభూమి కార్యక్రమం అప్పట్లో విజయవంతంగా జరిగింది. ప్రజలకు రోడ్లు, భవనాలు వంటి వసతులు ఏర్పడ్డాయి. ఇప్పుడు చంద్రబాబునాయుడు పీ 4 కార్యక్రమాన్ని చేపట్టారు. వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు, సంస్థలను పీ 4 లో భాగస్వాముల్ని చేస్తున్నారు. పీ-4 లో భాగంగా సర్వేపల్లి నియోజకవర్గంలో అత్యంత దుర్భర పరిస్థితుల్లో ఉన్న గిరిజన కాలనీలను పామాయిల్ ఫ్యాక్టరీలు దత్తత తీసుకునేలా ప్రయత్నిస్తున్నామన్నారు. మౌలిక వసతుల కల్పనతో పాటు విద్యాపరమైన సహకారం ఇచ్చి గిరిజనుల స్థితిగతుల్లో మార్పులు తెచ్చే ప్రయత్నంలో దాతల సహకారాన్ని కోరుతున్నామన్నారు. పీ-4 కార్యక్రమంలో భాగంగా మేం చేపట్టిన చర్యలకు ఫలితాలు వస్తున్నాయన్నారు. దేవరదిబ్బ గిరిజన కాలనీ చిన్నారులు బడికి వెళ్లడం కోసం ఎస్ఈఐఎల్ కంపెనీ బస్సు ఏర్పాటు చేసిందన్నారు. ముత్తుకూరు హైస్కూల్‌ను మోడల్ స్కూల్‌గా తీర్చిదిద్దే ప్రయత్నానికి మంచి స్పందన లభిస్తోందన్నారు. రెండు రోజుల్లో నటుడు మోహన్ బాబు కుమార్తె మంచు లక్ష్మీ స్కూల్ పరిశీలనకు రాబోతున్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో పరిశ్రమలు నిర్వహిస్తున్న కంపెనీలు తమ సీఎస్ఆర్ నిధులను ఈ ప్రాంతానికి ఖర్చు పెట్టాలని కోరుతున్నామన్నారు. పరిశ్రమల కాలుష్యం భరిస్తున్న మాప్రాంతప్రజల అవసరాలనుతీర్చేందుకు సీఎస్ఆర్ నిధులను వినియోగించాలని విన్నవి స్తున్నామన్నారు.

## శాకాంబరి అలంకారంలో వాసవి కన్యకా పరమేశ్వరి దేవి





**కోవూరు జులై19 ప్రభాతవార్త :** కోవూరులోని రైల్వే రోడ్డులో వెలసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ఆషాడ మాస శుక్రవారం పర్వదినం సందర్భంగా ప్రాత:కాలమునే అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు నందకిషోర్ స్వామి ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని శాకాంబరి అలంకారంలో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సీహెచ్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు సీహెచ్ వెంకటసుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి రమేష్‌బాబు, కోశాధికారి రమేష్‌బాబు, భక్తులు ఉన్నారు.

## ఖైదీలు సమాజంలో గౌరవంగా జీవించాలి



**కావలిరూరల్, జులై19 ప్రభాతవార్త** ఖైదీలు చెడు అలవాట్లకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి మంచి ప్రవర్తనతో నడుచుకుని సమాజంలో గౌరవంగా జీవించాలని కావలి మండల న్యాయ సేవాధికారిక సంస్థ ఛైర్మన్, కావలి సీనియర్ సివిల్ జడ్జి ఎ.గీతావాణి తెలిపారు.కావలి సబ్‌జైల్ నందు శనివారం న్యాయవిజ్ఞాన సదస్సును కావలి మండల న్యాయసేవాధికారికసంస్థ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎ.గీతావాణి ఖైదీలకు పలు సూచనలు, సలహాలను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జ్యూడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ జి.విక్రమ్‌సిన్హా, లీగల్ ఎయిడెడ్ మెంబర్ ఐ.సాయిప్రసాద్, పిఎల్‌వి అశోక్, జైలుసూపరిండెంట్ చిన్నసుబ్బయ్య, లోక్‌అదాలత్ సిబ్బంది, జైలుసిబ్బంది, ఖైదీలు పాల్గొన్నారు.

## పోతుగంటి అలేఖ్యను సత్కరించిన అమరా దంపతులు



**కావలిరూరల్, జులై19 ప్రభాతవార్త** కావలి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి సహకారంతో మాజీ మున్సిపల్ ఛైర్మన్, మాజీ వ్యవసాయ మార్కెటింగ్ కమిటి ఛైర్మన్ స్వర్గీయ గ్రంధి యానాదిశెట్టి తనయురాలు మాజీ మున్సిపల్ ఛైర్మన్ పోతుగంటి అలేఖ్య కావలి వ్యవసాయ మార్కెటింగ్ కమిటి ఛైర్మన్‌గా ఎంపికైన సందర్భంగా కావలి 33వ వార్డు మాజీ కౌన్సిలర్, కావలి పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, మాజీ కౌన్సిలర్ అమరా విజయలక్ష్మి దంపతులు శనివారం కావలి మాగుంటపార్వతమ్మ ట్రంకురోడ్డులోని స్వర్గీయ గ్రంధి యానాదిశెట్టి విగ్రహంవద్ద ఆమెకు తిరుమల ప్రసాదాన్ని అందచేసి దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తిరివీధి ప్రసాద్, కోటా రమేష్, పోతుగంటి శ్రీకాంత్, పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, టిడిపి నాయకులు పాల్గొని అలేఖ్యకు అభినందనలు తెలియచేశారు.

## ఏపీ మాజీ ఆఫ్కాఫ్ ఛైర్మెన్ కొండూరుఅనిల్ బాబుకు వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గా ఎంపిక



**కోవూరు..జులై19 ప్రభాతవార్త** వైసీపీ సీనియర్ మత్స్య కార నేత మాజీరాష్ట్ర ఆఫ్కాఫ్ ఛైర్మెన్ కొండూరు అనిల్ బాబు కు వైసీపీ రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక చేసారు. వైసీపీ అధినేత మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు నియామకం జరిగింది అని రాష్ట్ర కార్యదర్శి కొండూరు అనిల్ బాబు అన్నారు. తమపై ఉంచిన బాధ్యతలను పార్టీ బలోపేతం కొరకు పని చేస్తానని చెప్పారు. అందరివైసీపీ నాయకుల సహకారం తో పార్టీలో సముచిత స్థానం కల్పించిన వైసీపీ అధినేతజగన్ మోహన్ రెడ్డికి తాను కృతజ్ఞతలు తెలిపారు . పార్టీ ఆదేశాలు ప్రకారం రాష్ట్ర ములో పార్లమెంట్ నియోజకవర్గం లోని అసెంబ్లీ నియోజకవర్గం లను కేటాయించడం జరుగుతుంది అన్నారుఈ ప్రకారం కేంద్ర కార్యాలయముతో సమన్వయ్యము చేసుకొంటూ పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులుకు సహాయంగా ఉంటామని చెప్పారు. పార్టీ బలోపేతం కొరకుఎల్ల వేలాలకృషి చేస్తానని కొండూరు అనిల్ బాబు అన్నారు.

## 60 ఎకరాలు పొలానికి పేద ప్రజలకు పట్టాలు ఇప్పిస్తాం : ఎమ్మెల్యే

**పరిశ్రమలు తీసుకొచ్చి యువతీ యువకులకు ఉద్యోగులు కల్పిస్తాం**



**కొడవలూరు, జులై 19, ప్రభాతవార్త:** సుపరి పరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా కమ్మపాలెం, రేగడచిలుక పంచాయతీలలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పర్యటించారు. గడపగడపకు వెళ్లి ప్రజలకు సుపరి పరిపాలన గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికలలో చెప్పిన విధంగా, అంతకుమించి పథకాలను ప్రజలకు అందజేస్తున్నారు. త్వరలోనే చంద్రశేఖరపురం, రేగడిచిలిక ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పారిశ్రామిక తీసుకురావాలని సెంట్రల్, రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి జరిగిన నాలుగు సంవత్సరాలలో ఖచ్చితంగా యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. పట్టలేని 60 ఎకరాల భూమికి తహసిల్దార్ సమక్షంలో అందించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పుడు సమస్యలు ప్రజలు తెలపగా పరిష్కరిస్తామని తెలియజేశారు. అంతకుముందు పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాప వెంకటేశ్వర నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు బెల్లం వెంకయ్య నాయుడు, ఎంపీడీవో సుబ్బారావు, పిఒపిఆర్డి మహేశ్వరి, వ్యవసాయ అధికారి ని విజయలక్ష్మి, ఏపీఎం కృష్ణవేణి, ఎంఈఓ వసంత కుమారి, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## "నక్ష" అధునాతన సర్వే సాంకేతికతపై అవగాహన పెంచుకోండి : కమిషనర్ వై.ఓ నందన్




**నెల్లూరు కార్పొరేషన్,జులై 19 ప్రభాతవార్త:** కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారి ఆదేశాల మేరకు ఆరు రోజులపాటు "నక్ష" ప్రాజెక్ట్ పై నిర్వహించిన శిక్షణ ద్వారా పూర్తిస్థాయిలో అధునాతన సర్వే సాంకేతికతపై అవగాహన పెంచుకోవాలని వార్డు సచివాలయ కార్యదర్శులకు కమిషనర్ వై.ఓ నందన్ సూచించారు. స్థానిక హరనాథపురంలోని నారాయణ ఇంజనీరింగ్ కాలేజీలో జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో చివరి రోజైన శనివారం కమిషనర్ పాల్గొన్నారు. నక్ష శిక్షణ ద్వారా వార్డు సచివాలయ కార్యదర్శులకు నిపుణులు అందిస్తున్న విషయ పరిజ్ఞానాన్ని కమిషనర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ "నక్ష సర్వే" భూమి సర్వేను మ్యాప్ చేసే ప్రక్రియ అని వివరించారు. ఈ సర్వే ద్వారా భూమి సరిహద్దులు, సర్వే నెంబర్లు, ఇతర ముఖ్యమైన వివరాలను నమోదు చేయగలమని తెలిపారు. శిక్షణలో భాగంగా నక్ష ప్రాజెక్ట్ విధి విధానాలు, అధనాతన సర్వే సాంకేతికత, నగరపాలక సంస్థ పరిధిలో సర్వే చేయు విధానం, వెబ్ అప్లికేషన్, ప్రయోగాత్మకంగా లైవ్ సర్వే విధానం, రోవర్ల వినియోగం తదితర అంశాలపై నిపుణులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్లుగా డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే ఆనంద్ కుమార్, నక్ష మోడల్ అధికారి సతీష్ కుమార్ లు శిక్షణ ఇవ్వగా, రెవెన్యూ, అడ్మిన్, ప్లానింగ్, అమెనిటీస్ వార్డు సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.